

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 286 | కర్నూలు | శనివారం 28-11-2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

అమరావతి రైతులు చేసిన త్యాగాన్ని జగన్ అండ్ కో ఎగతాళి చేస్తున్నారు..



అమరావతి, నవంబరు 27(శ్రీచక్ర) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (ంఖ అఓ అష్ట్రజీనిటతీజీఎజీఎబీ ఔజీతిటబీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో అమరావతిపై పగబట్టారని ధ్వజమెత్తారు. రైతులు చేసిన త్యాగాన్ని కూడా ఎగతాళి చేస్తున్నారని ఆగ్రహించారు. వైసీపీ నేతలకు అమరావతి లాంటి నగరాలు రావడం ఇష్టం లేదని దుయ్యబట్టారు. ఈరోజు (శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజధాని అమరావతి పనుల గురించి సీఎం చర్చించారు.

ఏడీబీకి ఫిర్యాదు చేస్తున్నారు..: ఈ క్రమంలో రాజధాని అమరావతిపై వైసీపీకి చెందిన వ్యక్తులు అదే పనిగా ప్రపంచ బ్యాంక్, ఏడీబీకి ఫిర్యాదు చేస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి గుర్తుగా అమరావతిలో ఏదో ఒకటి ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు. తప్పనిసరిగా చేద్దామని సీఎం చంద్రబాబు బదులిచ్చారు. హార్టికల్చర్ హబ్‌ను డిసెంబరు 1వ తేదీన ప్రారంభిస్తున్నామని మంత్రులకు వివరించారు. హార్టికల్చర్ హబ్ అమలుకు ప్రత్యేక మిషన్ కూడా ఏర్పాటు చేసి ఒక సీఈవోను కూడా నియమిస్తున్నామని తెలిపారు.

ఆదిత్య రంగానికి రుషికొండ ప్యాలెస్..: విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్‌ను ఆదిత్య రంగానికి ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ సూచించింది. ఈ సబ్ కమిటీ రిపోర్ట్‌ను మంత్రివర్గం ముందు అధికారులు ఉంచి వివరణ ఇచ్చారు. రుషికొండ ప్యాలెస్‌కి సంబంధించి ఈవోఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్)ను అధ్యయనం చేసి 120 రోజుల్లో

సీఎం చంద్రబాబు ధ్వజం

పని ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనార్థం ఉంచుదామని గతంలో అనుకున్నాం కదా అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ప్రజలకు జగన్ చేసిన దుబారా ఏంటో తెలియచేద్దామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు పర్యాటక శాఖ తగిన ఏర్పాట్లను వెంటనే చేయాలని సూచించారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో కొఠియా గ్రామాలపై కేసులు, అక్కడ ప్రజలను ఇబ్బంది పెడుతున్న అంశాన్ని ఏపీ గిరిజన శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. ఈ విషయంపై ఒడిశా సీఎస్‌తో మాట్లాడాలని.. ఏపీ సీఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే తాను కూడా మాట్లాడతానని సీఎం చెప్పారు. పెట్టుబడిదారుల రక్షణ చట్టాన్ని వెంటనే ఆమోదించాలని తెలిపారు. జనవరి నాటికి ఆమోదించి, కేంద్రానికి పంపాలని సూచించారు.

ప్రాజెక్టులపై ప్రణాళికలను రూపొందించాలి..: ఏప్రిల్ 1వ తేదీ నాటికి కేంద్రంతో ఆమోదించి అమల్లోకి తీసుకువద్దామని సీఎం వెల్లడించారు. ఏపీలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సంబంధించి ఒక క్యాలెండర్‌ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎంఓయూ చేయడమే కాకుండా, ఆయా ప్రాజెక్టుల పనులను ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తి అవుతుంది, ఎప్పుడు ఓపెన్ చేస్తామనేది కూడా ఓ ప్రణాళిక అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్థిక శాఖలో పన్నుల వసూళ్లకు సంబంధించి ఏఐ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేస్తున్నామని అధికారులు వివరించారు. దీని ద్వారా మిగతా రాష్ట్రాలకు కూడా మనం సర్వీసు ప్రొవైడర్లుగా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు. లీడర్ షిప్, టెక్నాలజీ, నాలెడ్జ్ (ఎల్‌టీకే) ఉండాలని, దీని వల్ల అందరు శక్తివంతులవుతారని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ఏపీలో డిప్యూటీ మేయర్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్..

డిసెంబరు 5న పోలింగ్



విజయవాడ, నవంబరు 27(శ్రీచక్ర) : ఏపీలో పట్టణ స్థానిక సంస్థల పరోక్ష ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నోటిఫికేషన్ విడుదల చేశారు. 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల పరోక్ష ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించారు. డిసెంబరు 5వ తేదీ ఉదయం 11 గంటలకు డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 5వ తేదీన ఎన్నిక జరగకపోతే, మరుసటి రోజు డిసెంబరు 6వ తేదీన జరుపుతున్నట్లు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. డిసెంబరు 1వ తేదీన లేదా అంతకుముందే ప్రత్యేక సమావేశాలకు సంబంధించి సభ్యులకు నోటీసులు జారీ చేశారు. శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి – తాడేపల్లి కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు నిర్వహించనున్నారు. గతంలో వాయిదా పడిన నర్సీపట్నం, మాచర్ల మున్సిపాలిటీల వైస్ చైర్‌పర్సన్ పదవులకు కూడా డిసెంబరు 5వ తేదీనే ఎన్నికలు జరగనున్నాయి.నిన్న (గురువారం) పోలింగ్ ముగిసిన ఈ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు, ఫలితాలను నవంబరు 30వ తేదీన వెల్లడించనున్నారు. చేతులెత్తే పద్ధతిలో పరోక్ష ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అధికారులు సహకరించాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా విజ్ఞప్తి చేశారు.

డీలిమిటేషన్ ఆమోదానికి మ్యాజిక్ ఫిగర్ 360..

మద్దతు కూడగట్టే పనిలో కేంద్రం



న్యూఢిల్లీ నవంబరు 27(శ్రీచక్ర),లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లును ఆమోదింఎ జేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. బిల్లు పాస్ అయ్యేందుకు అవసరమైన 360 ఓట్ల మేజిక్ ఫిగర్‌ను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత రాజకీయ సమీకరణాలు అనుకూలిస్తే ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన డీఎంకే, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్ వర్గం) పార్టీలు ఈసారి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. రాష్ట్రాలవారీగా లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచుతామనే హామీని బిల్లు ముసాయిదాలోనే చేరిస్తే, మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ రెండు పార్టీలు స్పష్టం చేశాయి. కాంగ్రెస్‌తో తమిళనాడులో రాజకీయ విభేదాల నేపథ్యంలో ఇండియా కూటమి నుంచి వైదొలిగిన డీఎంకే కూడా తన వైఖరిని మార్చుకుంది. బిల్లుపై వ్యతిరేకతను పక్కనపెట్టింది. డీలిమిటేషన్ అనంతరం పార్లమెంటులో తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 7.2 శాతం ప్రాతినిధ్యం కొనసాగాలని డీఎంకే కోరుతోంది. రాష్ట్రాలవారీగా సీట్లను 50 శాతం పెంచుతామనే నిబంధనను బిల్లులో చేరిస్తే తమకు అభ్యంతరం లేదని డీఎంకే తెలిపింది. ఆ పార్టీకి లోక్‌సభలో 22 మంది ఎంపీలు ఉన్నారు.ఏప్రిల్ 17న రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, 298 మంది బిల్లుకు అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ ఆమోదానికి అవసరమైన 54 ఓట్లు తక్కువ పడ్డాయి. ప్రస్తుతం లోక్‌సభలో 540 మంది సభ్యులు పూర్తిస్థాయిలో హాజరైతే మూడింట రెండొంతుల మెజారిటీ సాధించేందుకు సుమారు 360 ఓట్లు అవసరమవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే కొందరు ఎంపీలు గైర్హాజరైతే అవసరమైన ఓట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.ఎన్డీయేకు ప్రస్తుతం 319 మంది సభ్యుల మద్దతు ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఇందులో బీజేపీకి చెందిన ఎంపీలు 241 మంది ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 28 మంది ఎంపీల్లో 20 మంది పార్టీ నుంచి బయటకు వచ్చి ప్రత్యేకంగా ఏర్పడిన ఎన్‌సీపీఐలో చేరి ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నారు. అలాగే, పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ నుంచి మరో ఎంపీ మద్దతు కూడా కేంద్ర ప్రభుత్వానికి లభించింది. ఇక శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీల మద్దతు లభిస్తే ఎన్డీయే బలం 328కి చేరుతుంది. డీఎంకేకు చెందిన 22 మంది ఎంపీల మద్దతు కూడా లభిస్తే మొత్తం బలం 350కి చేరుతుంది. అయినప్పటికీ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు మరో 10 ఓట్లు అవసరమవుతాయి. దీంతో మిగిలిన ఓట్లను సమీకరించడంపై కేంద్రం దృష్టి సారించింది.

అలా అయితేనే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు.. డీఎంకే డిమాండ్

న్యూఢిల్లీ నవంబరు 27(శ్రీచక్ర) డీలిమిటేషన్‌తో కూడిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్రం కసరత్తులు చేస్తోంది. ఉభయ సభల్లో తన సంఖ్యాబలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బిల్లుకు మద్దతు ఇవ్వడానికి తమిళనాడు ప్రతిపక్ష డీఎంకే రెండు షరతులను విధించినట్టు తెలుస్తోంది. వాటికి అంగీకరిస్తేనే.. పార్లమెంటులో అనుకూలంగా ఓటు వేస్తామని ఆ పార్టీ స్పష్టం చేసినట్టు సమాచారం. పునర్విభజనలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో ఒకేరీతిన లోక్‌సభ సభ్యుల సంఖ్యను 50 శాతానికి పెంచాలని, పార్లమెంట్‌లో తమిళనాడుకు ఉన్న 7.18 శాతం ప్రాతినిధ్యం డీలిమిటేషన్ తరువాత కూడా ఉండాలని డీఎంకే డిమాండ్ చేసిందని వార్తలు వస్తున్నాయి. 1971 జనాభా లెక్కల ప్రకారం ఉన్న లోక్‌సభ ప్రాతినిధ్య నిష్పత్తి మరో 25 ఏళ్లు యథాతథంగా కొనసాగించాలని ఆ పార్టీ తేల్చిచెప్పిందని మీడియా వర్గాలు వెల్లడించాయి. అయితే తమ డిమాండ్లను నెరవేరుస్తామని కేంద్రం నోటిమాటతో హామీ ఇస్తే సరిపోదని, ఈ అంశాలను బిల్లులో చేర్చాలని డీఎంకే పట్టుబట్టినట్టు వినికిడి.ఈ నేపథ్యంలో డిమాండ్ల విషయంలో తమ పార్టీ వెనక్కు తగ్గదని డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ఈరోజు (శుక్రవారం) తెలిపారు. లోక్‌సభలో తమ రాష్ట్ర ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశంలో రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో పార్లమెంట్ సభ్యుల సంఖ్య పెరిగినా, తమిళనాడు వాటా మాత్రం తగ్గకూడదని వివరించారు. కాగా ప్రస్తుతం ఆ రాష్ట్రంలో మొత్తం 39 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఒకవేళ కేంద్రం 50 శాతం పెంపునకు అంగీకరిస్తే.. అక్కడ సీట్ల సంఖ్య 59కు చేరుకుంటుంది.మరోవైపు డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం మోదీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. గతంలో ఆ బిల్లును ప్రవేశపెట్టగా.. అది వీగిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంది.



అది మీ బాధ్యత.. మదురై కలెక్టర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం..

తమిళనాడునవంబరు 27(శ్రీచక్ర)తిరుప్పరంకుండ్రం దీపం వివాదంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా స్పందించింది. కొండపై ఉన్న రాతి స్తంభం వద్ద కార్తీక దీపాన్ని వెలిగించాలన్న న్యాయస్థానం ఆదేశాలు అమలు కాకపోవడంపై మదురై జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించింది. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్‌దేనని స్పష్టం చేసింది. శుక్రవారం దీపం వివాదానికి సంబంధించి దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది మదురై జిల్లా కలెక్టర్ తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా న్యాయస్థానం స్పందిస్తూ.. 'ఆదేశాలను అమలు చేయాల్సింది మీరే కదా? కలెక్టర్‌గా మీకు ఆ బాధ్యత ఉంది కదా? మీరు ఆ పని పూర్తి చేయాలి కదా.. అసలు ఏం జరిగింది?' అంటూ ప్రశ్నించింది. జిల్లా మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై జస్టిస్ అరవింద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా సరే, కోర్టు ఆదేశాలను నీరుగార్చడానికి వీల్లేదని స్పష్టం చేశారు ఈ వివాదంలో తిరుప్పరంకుండ్రం ఆలయ ధర్మకర్తల మండలిపైనా విమర్శలు వ్యక్తమయ్యాయి . కోర్టు ఆదే శాలను అమలు చేయడంలో విఫలమయ్యా రంటూ పిటిషనర్లు, భారత పురావస్తు శాఖ తరపున వాదించిన న్యాయవాదులు పేర్కొన్నారు. మండలిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్మకర్తలను తొలగించాలని కూడా పిటిషనర్లు డిమాండ్ చేశారు.



అనకాపల్లి జిల్లా రోడ్డు ప్రమాదంలో యువతి మృతి..

హోం మంత్రి అనిత విచారం

అనకాపల్లి జిల్లా , నవంబరు 27(శ్రీచక్ర) : అనకాపల్లి జిల్లా రేగుపాలెం వై జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమాచారం అందగానే అక్కడకు చేరుకున్నారు. అధికారులను వివరాలు అడిగి అనిత తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ప్రమాదం జరిగిన జంక్షన్ వద్ద సిగ్నల్ లైట్లను వెంటనే ఏర్పాటు చేయాలని హోం మంత్రి అనిత ఆదేశించారు.

అసలు ఏం జరిగిందంటే..: తండ్రితో కలిసి కూతురు కల్యాణి ఈరోజు (శుక్రవారం) కాలేజీకి బైకుపై వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కూతురు కల్యాణికి తీవ్ర గాయాలు కాగా, తండ్రికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆమెను అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందింది. ఈ ఘటనకు ముందు.. తుని వైపు నుంచి వస్తున్న లారీ.. విశాఖపట్నానికి వచ్చేందుకు యూటర్న్ తీసుకుంటున్న లోడు లారీని ఢీకొట్టింది.దీంతో లారీ నుంచి ఐరన్ బండిల్ రోడ్డు మీదకు దొర్లుకుంటూ కాలేజీకి తండ్రితో వెళ్తున్న కూతురి కాలిపై నుంచి వెళ్లడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంపై సమాచారం అందగానే పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కూటమికి 74 శాతం ఓట్లు: పల్లా శ్రీనివాసరావు

అమరావతి,నవంబర్27:(శ్రీచక్ర)రాష్ట్రంలోజరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కూటమికి 74 శాతం ఓట్లతో అద్భుత విజయాన్ని అందించిన ప్రజలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు వల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీకి కేవలం 26 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని.. గ్రామీణ ఓటర్లలో ఆ పార్టీకి ఆదరణ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. బ్యాలెట్, పోస్టల్, ఈవీఎం.. ఏ పద్ధతిలో ఓటేసినా ప్రజల మద్దతు కూటమి వైపే ఉందనిమరోసారిరుజువైందని చెప్పుకొచ్చారు. 2021లో వైసీపీ దౌర్జన్యాలు, ఏకగ్రీవాలతో ఎన్నికలు జరిపితే, తాము పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని శ్రీనివాస రావు వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ నాయకత్వంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కుప్పం మండలం వానగుట్టపల్లిలో వైసీపీ నేతల దాడిలో చనిపోయింది టీడీపీ కార్యకర్తపై దాడి జరిగిందంటూ సాక్షి పత్రికలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



సంపాదకీయం

రాజ్యంగ సవరణ ఫిక్స్...

“చరిత్ర ఎప్పుడూ పాత గణాంకాల వద్ద ఆగిపోదు. పెరిగిన ప్రజల ఆశయాలకు తగ్గట్లుగా ప్రజాస్వామ్య వేదికను విస్తరించడమే నిజమైన రాజనీతిజ్ఞత.”1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించిన 543 లోక్‌సభ స్థానాలతోనే నేటికీ దేశం నడుస్తుండటం పార్లమెంటరీ వ్యవస్థలోని అసమతుల్యతకు నిదర్శనం. అప్పటికీ ఇప్పటికీ దేశ జనాభా దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య లక్షల నుంచి కోట్ల స్థాయికి చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు న్యాయం చేయాలని, ప్రాతినిధ్య ప్రాతిపదికను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ సహా విపక్షాలు మాత్రం పాత పల్లవినే అందుకుంటున్నాయి. “ఉన్న సీట్లను అలాగే ఉంచండి.. పునర్విభజన వద్దు” అంటూ అవి చేస్తున్న వాదనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి, పరిపాలనా సంస్కరణల కంటే రాజకీయ స్వార్థం, అభద్రతాభావమే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అసలు నియోజకవర్గాల పునర్విభజన ఎందుకు అత్యవసరమో పరిశీలిస్తే, పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశం. జనాభా విపరీతంగా పెరిగిన చోట ఒకే ప్రజాప్రతినిధిపై పనిభారం పెరిగి, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. ఇక ‘ప్రో-రేటా’ విధానం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేకుండా అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడవచ్చు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయాన్ని శిక్షగా మార్చకుండా, ఆయా రాష్ట్రాల ప్రస్తుత సీట్ల వాటా తగ్గకుండా నిష్పత్తి ప్రకారం సీట్లను పెంచే సమతూక విధానంతో దక్షిణాది ప్రయోజనాలను పూర్తిగా కాపాడవచ్చు. నిజానికి, ఏ విధానపరమైన చర్చా లేకుండానే డీలిమిటేషన్‌పై దక్షిణాదిలో భయాందోళనలు రేకెత్తించాలని విపక్షాలు చేస్తున్న ప్రయత్నాల్లోని డొల్లతనం ఇట్టే బయటపడుతోంది. గతంలో జనాభా నియంత్రణను ప్రోత్సహించేందుకు రాజ్యాంగ సవరణల ద్వారా పునర్విభజనను వాయిదా వేసిన మాట వాస్తవమే అయినా, శాశ్వతంగా జనాభా వాస్తవాలను విస్మరించడం ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదు. నూతన పార్లమెంటు భవనం విస్తృత ప్రాతినిధ్యానికి వీలుగా నిర్మితమైనందున ,పారదర్శకతతో కూడిన, అన్ని రాష్ట్రాలకు న్యాయం చేసే డీలిమిటేషన్ ప్రక్రియపై నిర్మాణాత్మక చర్చ జరగాల్సిన సమయం ఆసన్నమైంది.ఒకసారి గణాంకాలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. 1971 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 54.8 కోట్లు. అప్పుడు సగటున 10 లక్షల మంది పౌరులకు ఒక లోక్‌సభ సభ్యుడు ప్రాతినిధ్యం వహించేవారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా జనాభా నియంత్రణను ప్రోత్సహించే ఉద్దేశంతో సీట్ల సంఖ్యను 543 వద్ద స్తంభింపజేశారు. ఆ తర్వాత 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ గడువును 2026 తర్వాత జరిగే మొదటి జనగణన వరకు పొడిగించారు. నేడు 2026 నాటికి భారతదేశ జనాభా 145 కోట్ల మార్కును దాటేసింది. అంటే 1971 నాటి జనాభాకు, నేటి జనాభాకు ఏమైనా సంబంధం ఉందా? అస్సలు లేదు! నేడు ఒక లోక్‌సభ ఎంపీ సగటున 26 లక్షల నుంచి 30 లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహించాల్సి వస్తోంది. కొన్ని నగర నియోజకవర్గాల్లో ఉదాహరణకు మల్కాజిగిరి లేదా బెంగళూరు నార్త్ వంటి చోట్ల ఓటర్ల సంఖ్యే 30 లక్షలకు పైగా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో, ఒక ఎంపీ ఇంత భారీ జనాభా సమస్యలను పార్లమెంటులో ఎలా వినిపించగలరు? అమెరికా కాంగ్రెస్‌లో ప్రతి 7.8 లక్షల మందికి ఒక ప్రతినిధి ఉంటే, మనం మాత్రం 30 లక్షల మందికి ఒక ఎంపీని ఇచ్చి చేతులు దులుపుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. కనీనం కౌన్సిలర్లు, కార్పొరేటర్ల సంఖ్యను పెంచుతున్న మనం, చట్టసభల సభ్యుల సంఖ్యను 55 ఏళ్లుగా పెంచకపోవడం ఏ రకమైన న్యాయం?నియోజకవర్గాల పునర్విభజన అనగానే విపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలు ప్రధానంగా లేవనెత్తుతున్న భయం జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుంది అన్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం కేవలం ప్రస్తుత జనాభా నిష్పత్తిలోనే సీట్లు విభజిస్తే ఆ ఆందోళనలో కొంత అర్థం ఉండేది.ఒకవేళ 543 సీట్లను నేటి జనాభా ప్రకారం పంచితే, దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతం నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని కార్నెగీ ఎండోమెంట్, పీఆర్ఎస్ వంటి సంస్థలు విశ్లేషించాయి. కానీ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అది కాదు! కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా, బహిరంగ వేదికల మీదా స్పష్టమైన హామీ ఇచ్చారు?”ప్రో-రేటా పద్ధతిలో సీట్లను పెంచుతాం. ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రం కూడా తనకున్న ఒక్క సీటును గానీ, శాతాన్ని గానీ కోల్పోదు” అని. తెలుగు రాష్ట్రాల విషయానికే వస్తే, ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి పెరుగుతాయి . పార్లమెంటులో వాటా 4.60% నుంచి 4.65%కి చేరుతుంది. అలాగే తెలంగాణ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయి . వాటా 3.13% నుంచి 3.18%కి ఎగబాకుతుంది . పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో సీట్లు 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి చేరుకుంటాయి. మొత్తంగా చూస్తే, దక్షిణాది రాష్ట్రాల మొత్తం లోక్‌సభ సీట్లు 129 నుంచి 195కి పెరగడమే కాకుండా, మొత్తం సభలో దక్షిణాది వాటా 23.76 శాతం నుంచి 23.87 శాతానికి స్వల్పంగా పెరుగుతుంది తప్ప ఏమాత్రం తగ్గదు. .

వీబీ జి రామ్ జి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించాలి

డిసెంబర్ 15వ తేదీలోగా 1,730 పశువుల షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం కింద ప్రతి మండలంలో కనీసం 100 మంది రైతులను గుర్తించాలి

జలధార జలహారతి పనులను వేగవంతం చేయాలి

లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, నవంబర్ 27 (శ్రీచక్ర): జిల్లాలో వీబీ జి రామ్ జి పథకం, ఉపాధి హామీ పనులు, పశువుల షెడ్ల నిర్మాణం, పశుగ్రాస అభివృద్ధి, జలధార జలహారతి కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వీబీ జి రామ్ జి పథకం కింద వివిధ కార్యక్రమాల అమలు, మండలాల వారీగా సాధించిన పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వీబీ జి రామ్ జి పథకం కింద జిల్లాకు నిర్దేశించిన 43 వేల మందికి కూలీలకు పనికల్పన లక్ష్యం కాగా, ఇప్పటివరకు 17,294 మాత్రమే సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల కారణంగా పనుల పురోగతి తగ్గిందని చెప్పడం సరికాదని, ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రోజువారీగా పనులు చేపట్టాలని, ముఖ్యంగా చిప్పగిరి, ఆదోని, దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి తదితర మండలాల్లో పనితీరును మెరుగుపరచాలని ఆదేశించారు. ఏపీవోలు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి రోజు సాధించిన పురోగతిని తప్పనిసరిగా నివేదించాలని, లక్ష్యాలను చేరుకోని అధికారుల పనితీరును నిరంతరం సమీక్షిస్తామని స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనిదినాలు కల్పించడంతోపాటు ఎన్ఎంఎంఎస్ (నమ్స్) హాజరు నమోదులో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు ఫొటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధి కూలీలు ఉదయం 6.30 నుంచి 7 గంటలలోపు పని ప్రదేశాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే మొదటి ఫొటోను అప్‌లోడ్ చేయాలని సూచించారు. నాలుగు గంటల వ్యవధి అనంతరం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు రెండో ఫొటోను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయించాలన్నారు. ఇందుకోసం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్లు సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఆలూరు మండలంలో రెండో ఫొటో అప్‌లోడ్‌లో సాధించిన పురోగతిని ఇతర మండలాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం వారీగా వారపు లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రతి శుక్రవారం సాధించిన పురోగతి వివరాలను సమీక్షకు అందించాలని ఆదేశించారు.

డిసెంబర్ 15లోగా 1,730 పశువుల షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో మంజూరైన 1,730 పశువుల షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేసి డిసెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన పనుల వివరాలను పాత, కొత్త మంజూరులుగా విభజించి పరిశీలించాలని, లబ్ధిదారులవారీగాజాబితాలుసిద్ధం చేసుకొని ప్రతి రోజూ పురోగతిని సమీక్షించాలని సూచించారు. ఇంజనీరింగ్ కస్సల్టెంట్లు, ఏపీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంజూరైన అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని, నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పశుగ్రాస అభివృద్ధికి ప్రతి మండలంలో కనీసం 100 మంది పశుపోషకుల గుర్తింపు : రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 100 మంది అర్హులైన చిన్న, సన్నకారు రైతులను గుర్తించి, వారికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం కింద ఇప్పటికే 448 మంది రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన రైతుల దరఖాస్తులను డిసెంబర్ 2వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించారు. డిసెంబర్ 5వ తేదీలోగా పరిపాలనా అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. అర్హులైన రైతులందరికీ పథకం ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. దరఖాస్తులు తక్కువగా వచ్చాయని లక్ష్యాన్ని తగ్గించకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించి అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు. వెటర్నరీ వైద్యులు, ఏడీలు, వెటర్నరీ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు సమన్వయంతో పనిచేయాలని, పశువుల సంఖ్య అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలను గుర్తించి ప్రత్యేకకార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంద్వారాకూలీలకు గరిష్టంగా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.

జలధార జలహారతి పనులను వేగవంతం చేయాలి:జిల్లాలో గుర్తించిన 1,236 జలధార జలహారతి పనుల్లో ఇప్పటికే 1,150 పనులు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన పనులను కూడా తక్షణమే గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి 2026కు సంబంధించి రెండో విడత 2.0లో గుర్తించిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, డిసెంబర్ 15వ తేదీ నాటికి కనీసం 800 నుంచి 900 పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.మార్చినెలలోగాపనులన్నీ పూర్తి చేసే లక్ష్యంతో ప్రతి పనికి స్పష్టమైన ప్రణాళికసిద్ధంచేసుకోవాలన్నారు.పనుల అమలుకు అవసరమైన షెల్ఫ్‌లో పనులు తక్కువగా ఉన్న మండలాల్లో అదనపు పనులను వెంటనే గుర్తించి షెల్ఫ్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు సమన్వయంతో పనిచేస్తూ మిగిలిన పనుల గ్రౌండింగ్, పూర్తి ప్రక్రియను వేగవంతంచేయాలనికలెక్టర్అధికారులను ఆదేశించారు. సమావేశం లో డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఎంపిడిఓ లు, ఏపీడీ లు, ఏపీవో లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులను ప్రభుత్వ నిర్దేశిత ధరలకే వ్యాపారులు విక్రయించాలి

కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, నవంబర్ 27 (శ్రీచక్ర): వ్యాపారులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే నిత్యావసర సరుకులను విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యాపారస్థులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరల నియంత్రణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తూ, సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సామాన్య ప్రజలపై ధరల భారం పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా రైస్ కౌంటర్ల సంఖ్యను మరింత పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సివిల్ సప్లైస్ కమిషనర్‌తో మాట్లాడి జిల్లాకు రోజువారీగా కనీసం 35 నుంచి 40 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించేందుకు నిత్యావసర సరుకులను నిల్వ ఉంచడం, డిమాండ్‌ను ఆసరాగా చేసుకొని అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు వ్యాపారులు పాల్పడరాదని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు నిరంతరం మార్కెట్లలో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా, రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు, పామాయిల్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. కూరగాయల ధరలను నియంత్రించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు కూరగాయల విక్రయ స్టాళ్ల ఏర్పాటులో ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులు నేరుగా వినియోగదారులకు కూరగాయలు విక్రయించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు వినియోగదారులకు కూడా తక్కువ ధరలకు కూరగాయలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో అధికారులు, ప్రజలు సమష్టిగా పనిచేసి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్న విధంగానే ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను వ్యాపారులు, సంబంధిత వర్గాల వారు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు నిత్యావసర సరుకుల లభ్యతలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత వారిని ఆదేశించారు. బియ్యం సరఫరా, విక్రయాల వ్యవస్థలో భాగస్వాములైన మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు త్వరితగతిన జిల్లా పౌరసరఫరాల అధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ జిల్లాలో కూరగాయల ధరల్లో తరచూ హెచ్చుతగ్గులు చోటుచేసుకోకుండా, ఉత్పత్తిని పెంచేందుకు ఉద్యాన శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన సూచనలు, సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా రైస్ కౌంటర్ల సంఖ్యను మరింత పెంచనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఎస్ఓ రాజా రఘువీర్, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ , ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు..

గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

మంచం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి ?

వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గౌర హనుమంతు రెడ్డి



కల్లూరు, నవంబర్ 27 (శ్రీచక్ర): ఏ. గోకులపాడు గ్రామపంచాయతీలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గౌర హనుమంతు రెడ్డి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా హనుమంతు రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల ఏర్పాటు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామంలోని ప్రతి సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైతే వ్యక్తిగతంగా కూడా నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మంచం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని హనుమంతు రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కార్ ఫ్లాగ్స్, స్టిక్కర్ల ఆవిష్కరణ

సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



కర్నూలు, నవంబర్ 27 (శ్రీచక్ర): సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన కార్ ఫ్లాగ్స్, స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిశుక్రవారంకలెక్టరేట్‌లోఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, సైనిక కుటుంబాల సంక్షేమం కోసం విరాళాలు అందించాలని కోరారు. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవలు, త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ, కష్టాల్లో ఉన్న మాజీ సైనికులు, అమర జవాన్ల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్. మహేంద్రమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంజీవరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ పదవిని కొన్నాను అనే తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నవైస్.చైర్మన్.కొప్పుల.నాగజ్యోతి...

మార్కాపురం నవంబర్ 27 (శ్రీ చక్ర)మార్కాపురంలో కొంతమంది నా పదవిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ కొప్పుల నాగ జ్యోతి ధ్వజమెత్తారు. పట్టణంలోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైస్ చైర్మన్ పదవి కోసం డబ్బులు ఇచ్చానని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దయచేసి అటువంటి తప్పుడు ప్రచారాలని ప్రజలు నమ్మవద్దని, నేను గాని నా కుటుంబం గానీ ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం పద్ధతి కాదన్నారు. నేను ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని ఎక్కడ ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తప్పుడు ఆరోపణలు చేస్తున్న మీరు ప్రమాణం చేయడానికి సిద్ధమా అంటూ సవాలు విసిరారు. అంతేకాకుండా మున్సిపాలిటీ జనసేన పార్టీ వైస్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఉడా చైర్మన్ రియాజ్, రాష్ట్ర హజ్ డైరెక్టర్ మిర్జా అబిద్కు, డైరెక్టర్ సాధిక్, మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున రావు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



సల్కాపురం గ్రామ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ షేకున్ బీని గెలిపించండి

కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో విజ్ఞప్తి



కల్లూరు, నవంబర్ 27 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కల్లూరు మండలం సల్కాపురం గ్రామపంచాయతీలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ షేకున్ బీ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు దండు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ దండు వాణి, దండు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ షేకున్ బీకి మద్దతు తెలపాలని కోరారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో వాటర్ ట్యాంకులు నిర్మించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారని తెలిపారు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల వ్యయంతో మార్కాపురం నుంచి సల్కాపురం గ్రామానికి రహదారి నిర్మాణం చేయించారని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైతే వ్యక్తిగతంగా కూడా నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, సర్పంచ్ అభ్యర్థి షేక్ షేకున్ బీకి ఒక అవకాశం కల్పించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సల్కాపురం గ్రామ అభివృద్ధికి కూటమి అభ్యర్థి కురువ వరలక్ష్మిని గెలిపించండి

మంచం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో విజ్ఞప్తి



కల్లూరు, నవంబర్ 27 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కల్లూరు మండలం సల్కాపురం గ్రామపంచాయతీలో గౌరు దంపతుల ఆశీస్సులతో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కురువ వరలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి మంచం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు వై. దేవేందర్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి కురువ వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని, గ్రామ అభివృద్ధి కోసం అవసరమైతే వ్యక్తిగతంగా కూడా నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నానని సర్పంచ్ అభ్యర్థి కురువ వరలక్ష్మి తెలిపారు. గ్రామ ప్రజలు తనకు ఒక అవకాశం కల్పిస్తే సల్కాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలందరూ మంచం గుర్తుకు ఓటు వేసి కురువ వరలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామకృష్ణ, బోయ వెంకటేష్, మహేంద్ర, మధు, ఓబులేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ ఉద్యోగ అవకాశాలపై డిసెంబర్ 8న అవగాహన కార్యక్రమం

అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిxజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, నవంబర్ 26 (శ్రీచక్ర): భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 8వ తేదీన నంద్యాలలోని పి.ఎస్.సి. కె.వి.ఎస్.సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత వైమానిక దళ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో అందుబాటులో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలు, విద్యార్హతలు, వయోపరిమితి, నియామక నిబంధనలు, ఎంపిక విధానం, నియామక ప్రక్రియ తదితర అంశాలపై యువతకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దేశ రక్షణ రంగంలో సేవలందించాలనే ఆసక్తి, అర్హత కలిగిన నంద్యాల జిల్లా యువతకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చక్కటి అవకాశమని తెలిపారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రతిభకు తగిన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు .జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన యువతతో పాటు, వైమానిక దళ నియామకాలకు అర్హత కలిగిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. వైమానిక దళంలో చేరేందుకు అవసరమైన అర్హతలు, ఎంపిక ప్రక్రియపై నేరుగా అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో ఉద్యోగాలు సాధించి దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

వెంకయ్యపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో ఒక్కటైన ప్రేమజంట

మూడేళ్ల ప్రేమకు వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన యువతీ యువకులు

తమకు కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరిన ప్రేమజంట





కర్నూలు, నవంబర్ 27 (శ్రీచక్ర): కర్నూలు నగర సమీపంలోని వెంకయ్య పల్లి వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రేమజంట వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అనంతపురం జిల్లా బత్తలపల్లికి చెందిన ఎస్. పవిత్ర (23), సూదిరెడ్డిపల్లికి చెందిన డి. మదన్ (23) పెద్దల సమక్షంలో, పరస్పర అంగీకారంతో ఆలయంలో వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు పవిత్ర, మదన్ మాట్లాడుతూ.. తాము గీతాంజలి నర్సింగ్ కళాశాలలో చదువుతున్న సమయంలో పరిచయమై, గత మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నామని తెలిపారు. తమ ప్రేమ విషయాన్ని ఇంట్లో తెలియజేసి వివాహానికి అంగీకరించాలని కోరగా కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలిపారని చెప్పారు. దీంతో ఇద్దరం పరస్పర ఇష్టంతో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని, వెంకయ్యపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో పెళ్లి చేసుకున్నామని వెల్లడించారు. తమ వివాహం నేపథ్యంలో కుటుంబ సభ్యుల నుంచి హాని జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు రక్షణ కల్పించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ వివాహ కార్యక్రమంలో రామకృష్ణ, దానమయ్య, పాత బస్టాండ్ రవి, తేజ, బాలు, రంగడు, చిన్న, హర్ష, కోసన్న, రంగ, రవి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం, అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తప్పవు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సురక్షిత వసతి, మెరుగైన విద్యా సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి

సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాంxజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





కర్నూలు, నవంబర్ 27 (శ్రీచక్ర): జిల్లాలోని సీజనల్ హాస్టళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, అవకతవకలు, నిధుల దుర్వినియోగానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను స్వయం సహాయక సంఘాల (ూఊఉ) సభ్యులను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనం, వసతి, విద్యా సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు బిల్లులు సమర్పించినా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి సీజనల్ హాస్టళ్ల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వలస కుటుంబాల పిల్లల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా, మధ్యలో చదువు మానివేయకుండా నిరంతర విద్యను అందించాలనే లక్ష్యంతో సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పటికీ వారి పిల్లలకు నాణ్యమైన విద్య, సురక్షిత వసతి, పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీజనల్ హాస్టళ్లలో ఒక్కో కేంద్రంలో నిర్దేశించిన విధంగా 45 నుంచి 50 మంది విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు, వారికి రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం, సురక్షితమైన నిద్ర వసతి, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు తప్పనిసరిగా అందించాలన్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక ట్యూషన్లు నిర్వహించాలని, పాఠశాలల్లో నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేయడంతో పాటు హోంవర్క్ పూర్తి చేయించేందుకు ప్రతిరోజూ రెండు గంటలపాటు నాణ్యమైన బోధన అందించాలన్నారు. సీజనల్ హాస్టళ్ల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ అధికారుల ద్వారా నివేదికలు తెప్పించగా, కొన్ని కేంద్రాల్లో భోజనం, వసతి, విద్యా సదుపాయాల కల్పనలో లోపాలు ఉన్నట్లు, నివేదికలు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు అందించాల్సిన సదుపాయాలను కల్పించకుండా తప్పుడు బిల్లులు సమర్పించడం తీవ్రమైన తప్పిదమని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. xవారం రోజుల్లో అన్ని లోపాలు సరిచేయాలిసీజనల్ హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, వసతి గదులు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే గుర్తించి వారం రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాను స్వయంగా ఎప్పటికప్పుడు సీజనల్ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, సంబంధిత ఆర్డీవోలు కూడా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి హాస్టళ్ల నిర్వహణను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం లేదా అవకతవకలు గుర్తిస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులతో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. xనాణ్యమైన భోజనం, విద్యా బోధనలో రాజీ వద్దువిద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఉదయం అల్పాహారం, రాత్రి భోజనం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ట్యూషన్ల నిర్వహణకు అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించి, వారు తగిన దుస్తులతో హాజరై విద్యార్థులకు క్రమం తప్పకుండా బోధన అందించేలా చూడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వలస వెళ్లిన సందర్భాల్లో పిల్లలకు అవసరమైన సంరక్షణ, భద్రత కల్పించాల్సిన పూర్తి బాధ్యత సంబంధిత ూఊఉలు, ఔఊలదేనని స్పష్టం చేశారు. విద్యార్థులు రాత్రిపూట హాస్టల్‌లోనే బస చేయాల్సిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. విద్యార్థులు తమ తాతయ్య, అమ్మమ్మ లేదా ఇతర కుటుంబ సభ్యుల వద్ద ఉండాలనుకుంటే, సంబంధిత వివరాలను ధ్రువీకరించి, తగిన పరిశీలన అనంతరం మాత్రమే అనుమతించాలని సూచించారు. xప్రతిరోజూ జియో ట్యాగింగ్ ఫొటోలతో గూగుల్ షీట్ నిర్వహణసీజనల్ హాస్టళ్లలో రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా గూగుల్ షీట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం, సాయంత్రం విద్యార్థుల హాజరు, అల్పాహారం, భోజనం, ట్యూషన్ల నిర్వహణకు సంబంధించిన ఫొటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. ఫొటోలన్నీ తేదీ, సమయం, ప్రదేశంతో కూడిన జియో ట్యాగింగ్‌తో స్పష్టంగా ఉండాలని సూచించారు. ఉదయం విద్యార్థుల హాజరు, అల్పాహారం తయారీ, వడ్డింపు, ట్యూషన్ల నిర్వహణకు సంబంధించిన ఫొటోలు, సాయంత్రం భోజనం, విద్యార్థులకు బోధన అందిస్తున్న దృశ్యాలను నిర్దేశిత సంఖ్యలో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా ప్రతిరోజూ గూగుల్ షీట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఈ వివరాలను రోజువారీగా జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. xఅధికారుల నిరంతర పర్యవేక్షణ ? బిల్లుల ఆడిట్‌మండల విద్యాశాఖ అధికారులు (ఓఖూలు) సీజనల్ హాస్టళ్లను తరచూ సందర్శించి, విద్యార్థుల హాజరు, రిజిస్టర్లు, భోజన సదుపాయాలు, ట్యూషన్ల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో రిజిస్టర్లలో తమ పరిశీలన వివరాలు, సూచనలు నమోదు చేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. సీజనల్ హాస్టళ్లకు సంబంధించి సమర్పించే బిల్లులను జిల్లా ఆడిటర్ ద్వారా తనిఖీ చేయిస్తామని, నిధుల వినియోగంలో ఏవైనా అవకతవకలు, తప్పుడు బిల్లులు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ూఊఉలపై బ్లాక్‌లిస్టింగ్ చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే వారికి అప్పగించిన నిర్వహణ బాధ్యతలను తొలగించి ప్రత్యామ్నాయ సంస్థలకు అప్పగిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని వ్యాపారంగా భావించకుండా, సామాజిక బాధ్యతగా తీసుకుని సేవాభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలనే కారణంగా చూపి వారికి నాణ్యమైన భోజనం, విద్య, వసతి కల్పనలో వివక్ష చూపకూడదన్నారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని, ప్రతి విద్యార్థిని సొంత బిడ్డగా భావించి సంరక్షించాలని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 13 మండలాల్లో ఏర్పాటు చేసిన 100 సీజనల్ హాస్టళ్ల అసలు లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల చదువు నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకరాజు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రావు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ూఊఉ సభ్యులు, ఔఊ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి బలపరిచిన మంజేరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కనకరత్నం గెలుపుపై ధీమా.



కాజులూరు, నవంబర్ 27(శ్రీచక్ర)కాజులూరు మండలం మంజేరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గండి కనకరత్నం తన గెలుపు వీషయంలో దీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ప్రచారం సమయం ముగియడంతో సర్పంచ్ అభ్యర్థి కనక రత్నం తన గెలుపుపై దీమా వ్యక్తం చేశారు.ఇదిఇలా ఉండగా తనకు కేటాయించిన మంచం గుర్తుపై ఓటు వేయాలంటూ తన అనుచరులతో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రచారం హోరెత్తించారు. దివంగత మాజీ సర్పంచ్ గండి పాపయ్య సతీమణి, గెలుపుకోసం మాజీ ఎంపీటీసీ గండి మణికంఠ తల్లి కనకరత్నం విజయమే లక్ష్యంగా శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ కరవత్రాలు పంపిణీ చేసి ఓటర్లను అమూల్యమైన ఓటును మంచం గుర్తుపై వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మద్దతుతో కూటమి అభ్యర్థిగా కనకరత్నం బరిలో నిలిచారని గండి మణికంఠ తెలిపారు.మంజేరు గ్రామ ప్రజలు మంచం గుర్తుపై ఓటు వేసి తన తల్లి గండి కనకరత్నంను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కనకరత్నం సర్పంచ్గా విజయం సాధిస్తే గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని, గ్రామంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మంజేరు ఓటర్లు మంచం గుర్తుపై ఓటు వేసి గండి కనకరత్నంను గెలిపించాలని మణికంఠ కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనతో కనకరత్నం గెలుపుపై తన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

బత్తలవల్లం పంచాయతీ నాలుగు గ్రామాల ప్రజలకు తడ బాలరాజు కృతజ్ఞతలుమీ ఆదరణ.మీ ఆశీర్వాదం.నా బాధ్యత



వరదయ్యపాలెం, నవంబర్, 27(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం, బత్తలవల్లం పంచాయతీ వరిధిలోని బత్తలవల్లం, విట్టయ్యపాలెం , రాచకండ్రిగ, చెదులపాకం నాలుగు గ్రామాల ప్రజలకు సర్పంచ్గా ఎన్నికైన తడ బాలరాజు చేతులెత్తి నమస్కరి స్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నన్ను ప్రతి గ్రామంలో ఇంత ఘనంగా ఆదరించి, అఖండ మెజారిటీతో గెలిపించిన గ్రామ పెద్దలకు, యువతకు, అవ్వాతాతలకు, మహిళలకు, అభిమానులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మీరు నాపై ఉంచిన నమ్మకానికి, ప్రేమకు, ఆదరణకు జీవితాంతం రుణపడి ఉంటాను. మీరు అందించిన ఈ విజయాన్ని ఒక పదవిగా కాకుండా, నాలుగు గ్రామాల అభివృద్ధికి మీరు నాకు అప్పగించిన బాధ్యతగా భావిస్తున్నాను.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువతకు అవకాశాలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను.మీరు నాకు ఇచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని నిలబెట్టుకుంటూ, నాలుగు గ్రామాల అభివృద్ధికి పునాది వేసి, ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవ చేస్తానని హృదయపూర్వకంగా హామీ ఇస్తున్నాను.నన్ను అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ మరోసారి చేతులెత్తి నమస్కరిస్తూ, పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మీ తడ బాలరాజు సర్పంచ్, బత్తలవల్లం పంచాయతీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



తిరుపతి, నవంబర్, 27(శ్రీ చక్ర)నాడు కుతూహలమ్మ గార్ని నేడు హేమలతని జడ్పీ చైర్మన్ చేయడంపై ఎస్సీలకు మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్న చంద్రబాబుకి అభినందనలతో కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధికంగా విజయం సాధించడంపై ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు నాడు జిల్లా మంత్రిగా ఎస్సీ మహిళ అయిన కుతూహలమ్మ గార్ని జడ్పీ చైర్మన్ చేయడంలో చక్రం తిప్పిన చంద్రబాబు నేడు ఎస్సీ మహిళ మాజీ ఎమ్మెల్యే హేమలతకి అవకా శం కల్పించి ఎస్సీలు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు పలు ప్రజాసమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకి విన్నవించారు..

గ్రామాభివృద్ధికి నిధులు ఆటంకం అయితే నేనే భరిస్తా: సర్పంచ్ అభ్యర్థి వట్టూరి

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా
కాజులూరులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
ఉంగరం గుర్తుకు ఓటు వేయాలంటూ
అనుచరులతో పట్టాభి రామయ్య ప్రచారం





కాజులూరు, నవంబర్ 27(శ్రీచక్ర)మండల కేంద్రమైన కాజులూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గిరికి ఎన్నికల్లో కాజులూరు గ్రామానికి చెందిన వట్టూరి పట్టాభిరామయ్య ఎన్నికల బరిలో ఉన్నారు. ఇక్కడ పంచాయతీ జనరల్ కేటగిరికి కేటాయించడంతో స్థానిక గ్రామ ప్రజల కోరిక మేరకు ఆయన గ్రామ సర్పంచి పదవికి పోటీ చేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజలతో పాటు అన్ని పార్టీలకు చెందిన నేతలు ప్రోద్బలంతో ఎన్నికల బరిలో దిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వట్టూరి వట్టాభి రామయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా తన అనుచరులతో ఆయనకు కేటాయించిన ఉంగరం గుర్తుతో ప్రచారం ముమ్మరం చేశారు ప్రచారంలో ఓటర్ల ముందుకెళుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా తనకు తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. ప్రధానంగా గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, డ్రెయినేజీ, వైద్య సదుపాయాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధికితాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏవిధమైన ఆర్థికపరమైన పలాపేక్ష ఆశించి తాను సర్పంచి పదవికి పోటీ చేయడంలేదని గ్రామ అభివృద్ధే ధ్యేయంగా తాను ఈ పదవికి పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు . గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ నిధులు ఆటంకానికి సమస్య అయితే అవసరమైతే తనే ముందుగా తన సొంత ఆర్థిక నిధులతో గ్రామాభివృద్ధి చేస్తానని సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో విద్యుత్తు సమస్య ఉందని ముఖ్యంగా త్రీఫేస్ విద్యుత్తు రావడం లేదని ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. అలాగే వైద్యం విషయంలో సరైన సదుపాయాలు లేవని తన బంధువులు, తన కుమారుడు వైద్య వృత్తిలో ఉన్నారని ముఖ్యంగా అవసరాన్ని బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్యం అందజేస్తామనిఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పట్టాభి రామయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన కాజులూరుకు ఆర్టీసీ సదుపాయం లేదని అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. దీంతో మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న శ్రీశక్తి పథకాన్ని మహిళలకు వర్తించేలా చేస్తానని అన్నారు . అలాగే డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ముఖ్యంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య తారా స్థాయిలో ఉందని పలు సందర్భంలోహల్లో మురుగు సైతం ఇక్కడ ప్రజలకు అందజేస్తున్నారని సమస్యను పూర్తి చేసినందుకు దేశ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాన్ని సక్రమంగా పూర్తి చేసి ఇంటింటికి కుళాయి వేయించి స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయనున్నట్లు పట్టాభి రామయ్య పేర్కొన్నారు. ప్రజలకు సరైన రీతిలో అభివృద్ధి కావాలంటే ఉంగరం గుర్తుపై ఓటును వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని పట్టాభి రామయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈయన వెంట ప్రచారంలో గ్రామానికి చెందిన పలువురు పార్టీలకుఅతీతంగా భారీ స్థాయిలో ప్రచారంలో పాల్గొన్నారు.

శీల గ్రామంలో ఇద్దరు మహిళా మణులు మధ్య సర్పంచ్ గిరికి హోరాహోరీ పోరు...

కత్తెర గుర్తుతో గుంటముక్కల సత్యవరలక్ష్మి...
మంచం గుర్తుతో కోట లోవకుమారి ప్రచారం ముమ్మరం...







కాజులూరు, నవంబర్ 27(శ్రీచక్ర) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాజులూరు మండలం శీల గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. సర్పంచ్ పదవి కోసం ఇద్దరు మహిళా మణులు అ పోటీ పడుతుండటంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. ఇక్కడ గ్రామంలో సర్పంచి పీఠానికి జనరల్ మహిళకు కేటాయించగా ఒకవైపు ఓసి మహిళ గుంటముక్కల సత్యవరలక్ష్మి కత్తెర గుర్తుపై, మరోవైపు బిసి చెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన కోట లోవకుమారి మంచం గుర్తుపై ఎన్నికల బరిలో నిలిచి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇద్దర సర్పంచి గిరి పోటీలో ఉన్న ఇద్దరు మహిళలు తన అనుచరులతో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్ల మద్దతు కోరారు.కత్తెర గుర్తుతో గుంటముక్కల సత్యవరలక్ష్మి ప్రచారం....కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న గుంటముక్కల సత్యవరలక్ష్మి గ్రామంలో తన మద్దతుదారులతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తనను సర్పంచ్గా గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామ సమస్యలను తన సమస్యలుగా భావించి, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ శీల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె పేర్కొంటున్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.మంచం గుర్తుతో కోట లోవకుమారి ప్రచార ముమ్మరం....మరోవైపు మంచం గుర్తుపై పోటీ చేస్తున్న కోట లోవకుమారి కూడా ప్రచారంలో విస్తృతంగా తన మిత్రులతో ఇంటింటికీ తిరిగి ఓటర్లను మంచం గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తనను సర్పంచ్గా గెలిపిస్తే గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇస్తున్నారు. అవసరమైన నిధులను సమీకరించి గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని చెబుతున్నారు. మంచం గుర్తుపై ఓటు వేసి తన విజయానికి బాటలు వేయాలని ఓటర్లను కోరుతున్నారు. ఇద్దరు అభ్యర్థులూ మహిళలే కావడం, గ్రామాభివృద్ధిపై భిన్నమైన హామీలతో ప్రజల్లోకి వెళ్తుండటం శీల గ్రామంలో పంచాయతీ ఎన్నికలపై ఆసక్తి చూపుతున్నారు ఎవరికి వారే తమ ప్రచారంలో ప్రజల మద్దతు లభిస్తోందని ధీమా వ్యక్తం చేస్తుండటంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఊపందుకుంది . ఏదైనా ఇక్కడ రసవత్తరంగా పోటీ నెలకోనడంతో గెలుపంపై ఎవరిదీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

పులివెల్లం సర్పంచ్గా కతారి నాగభూషణమ్మ ఘన విజయం207 ఓట్ల మెజారిటీతో విజయకేతనం.. అభినందనలు తెలిపిన జడ్పీటీసీ తడ శ్రీనివాసులు

వరదయ్యపాలెం, నవంబర్, 27(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం పులివెల్లం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కతారి నాగభూషణమ్మ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో గ్రామంలో ఆమె అనుచరులు, అభిమానులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు.ఎన్నికల ప్రచార సమయంలో గ్రామ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు చేరువైన నాగభూషణమ్మకు ఓటర్లు తమ మద్దతును ఓట్ల రూపంలో తెలియజేశారు. ప్రజల ఆదరాభిమానాలు, నమ్మకంతో సర్పంచ్గా ఎన్నికైన ఆమెకు గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా పులివెల్లం గ్రామ సర్పంచ్గా 207 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన కతారి నాగభూషణమ్మను వరదయ్యపాలెం మండల జడ్పీటీసీ తడ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తడ శ్రీనివాసులు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. 207 ఓట్ల భారీ మెజారిటీతో సాధించిన ఈ విజయం నాగభూ షణమ్మపై గ్రామ ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. నూతన సర్పంచ్ నాయకత్వంలో పులివెల్లం గ్రామాభివృద్ధికి కొత్త దిశగా అడుగులు పడతాయని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



70 ఏళ్ల కడూరు పంచాయతీ చరిత్రలో సరికొత్త రికార్డు..

తొలిసారిగా వెంకటరెడ్డికండ్రిగకు సర్పంచ్ పీఠంజ్ఞానసుందరికి సర్పంచ్గా అవకాశం కల్పించిన ఓటర్లు.. ఉప సర్పంచ్గా ముప్పాల జయప్రకాశ్ ఏకగ్రీవ ఎన్నిక



వరదయ్యపాలెం, నవంబర్, 27(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం కడూరు పంచాయతీ 70 ఏళ్ల చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. పంచాయతీ చరిత్రలో తొలిసారిగా వెంకటరెడ్డికండ్రిగ గ్రామానికి చెందిన జ్ఞానసుందరి సర్పంచ్గా ఎన్నికై రికార్డు సృష్టించారు. టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి పరుచూరి మల్లికార్జున్ చౌదరి తల్లిగారైన జ్ఞానసుందరికి ప్రజలు సర్పంచ్గా అవకాశం కల్పిస్తూ తమ ఓటుతో తీర్పు ఇచ్చారు.కడూరు పంచాయతీ రాజకీయ చరిత్రలో తొలిసారిగా సర్పంచ్ పీఠం వెంకటరెడ్డికండ్రిగ గ్రామానికి దక్కడం స్థానికంగా విశేష చర్చనీయాంశంగా మారింది. పరుచూరి మల్లికార్జున్ చౌదరి కృషి, స్థానిక ప్రజల మద్దతుతో జ్ఞానసుందరి సర్పంచ్గా ఎన్నికై కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు.అదేవిధంగా, కడూరు పంచాయతీ ఉప సర్పంచ్గా సుబ్బరాజు కండ్రిగకు చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసరాజు కుమారుడు ముప్పాల జయప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తమకు మద్దతుగా నిలిచి గెలిపించిన పంచాయతీ ప్రజలకు, టీడీపీ, కార్యకర్తలకు నూతన సర్పంచ్ జ్ఞానసుందరి, ఉప సర్పంచ్ జయప్రకాశ్, పరుచూరి మల్లికార్జున్ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

కంచరపాలెం సర్పంచ్గా ఎం. దశరధన్ ఘన విజయం ప్రజల మద్దతుతో గెలుపు.. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

వరదయ్యపాలెం, నవంబర్, 27(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామ సర్పంచ్గా టీడీపీకి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు, మండల ప్రధాన కార్యదర్శి ఎం. దశరధన్ విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయనకు ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ, గ్రామ ప్రజల ఆదరణ, మద్దతుతో విజయాన్ని అందుకున్నారు. టీడీపీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీకి ప్రాణాలు పెట్టే సైనికుడిగా గుర్తింపు పొందిన ఎం. దశరధన్, కంచరపాలెం గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఈ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా తనను సర్పంచ్గా గెలిపించిన కంచరపాలెం పంచాయతీ ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎం. దశరధన్ తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెటుకుంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.



జగన్ కు అటూ... ఇటూ...



విజయవాడ, నవంబరు 27, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో ఆసక్తికర సమీకరణానికి తెరలేచింది. వీఆర్పీ అధినేత విజయసాయిరెడ్డి వచ్చే ఉగాది తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లోని క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకుంటూ ప్రజల మధ్యకు వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. విశేషమేమిటంటే, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా దాదాపుగా ఇదే సమయానికి పాదయాత్ర చేపట్టాలనే ఆలోచనలో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇద్దరూ దాదాపు ఒకేసారి పోటాపోటీగా రాజకీయం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే వైఎస్ జగన్‌పై విజయసాయిరెడ్డి మాటల దాడిని గణనీయంగా పెంచారు. గతంలో జగన్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, తన విషయంలోనూ అదే రీతిలో వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు వైసీపీలో అత్యంత కీలక నేతగా, వ్యూహకర్తగా పనిచేసిన విజయసాయిరెడ్డి.. ఇప్పుడు నేరుగా జగన్‌నే లక్ష్యంగా చేసుకుంటూ విమర్శల పదును పెంచడం, అదే సమయంలో పాదయాత్రకు సిద్ధమవడం ఏపీ రాజకీయాలకు కొత్త మలుపుగా మారింది. పాదయాత్ర వేళ ఒకేసారి పోటాపోటీగా సాగితే క్షేత్రస్థాయిలో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం ఉంది. జగన్ పాదయాత్ర ద్వారా వైసీపీ క్యాడర్‌ను సమీకరించుకుని, గత ప్రభుత్వ హయాంలోని అంశాలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తుంటే.. విజయసాయిరెడ్డి గ్రామాల్లోని సమస్యలను ప్రస్తావిస్తూ ప్రత్యామ్నాయ స్వరం వినిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకే కాలంలో ఇద్దరు నేతల నడక మొదలైతే మీడియా ఫోకస్, సోషల్ మీడియా చర్చలు, నియోజకవర్గాల వారీగా జరిగే సమీకరణల్లో పోటాపోటీ వాతావరణం నెలకొనడం ఖాయంగా కనిపిస్తోంది. జగన్‌పై వెన్నుపోటు ఆరోపణలు చేస్తూనే, తాను పార్టీ అధినేతనైనా సీఎం అభ్యర్థిని కానంటూ విజయసాయిరెడ్డి చెబుతున్న మాటలు కూడా వ్యూహాత్మకంగానే కనిపిస్తున్నాయి. అధికారం కోసం కాకుండా సామాజిక న్యాయం, క్షేత్రస్థాయి సమస్యలు, కొత్త తరం భాగస్వామ్యం వంటి అంశాలతో ప్రజల్లోకి వెళ్లడం ద్వారా.. వైసీపీకి అసంతృప్తిగా ఉన్న వర్గాలు లేదా కొత్తగా రాజకీయ మార్పు కోరుకునే వారిని ఆకర్షించాలని ఆయన చూస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, వైసీపీలో సుదీర్ఘకాలం పనిచేసిన విజయసాయిరెడ్డి చేసే విమర్శలు, పాదయాత్ర ప్రకటన వైసీపీ ఓటు బ్యాంకు లేదా క్యాడర్‌పై ఎంతమేరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు జగన్ తన బలాన్ని, క్యాడర్ నిబద్ధతను నిరూపించుకోవాలని చూస్తుంటే, మరోవైపు ఆయన పూర్వ సహచరుడిగా ఉన్న విజయసాయిరెడ్డి పోటాపోటీగా జనంలోకి రావడం వైసీపీకి రాజకీయంగా కొత్త తలనొప్పిగా మారే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి, వచ్చే ఉగాది తర్వాత ఏపీ రాజకీయాల్లో 'పాదయాత్రల పోరు' కొత్త ఆకర్షణగా నిలవబోతోంది. జగన్ పాదయాత్ర ఆలోచనకు పోటీగా విజయసాయిరెడ్డి పాదయాత్రకు రెడీ కావడం, మాటల దాడిని మరింత తీవ్రతరం చేయడం చూస్తుంటే రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయ సమీకరణాలు, పరస్పర విమర్శలు, క్షేత్రస్థాయి పోరాటాలు మరింత రసవత్తరంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

జగన్ కు ఓటు బ్యాంకు పదిలం

కడప, నవంబరు 27,వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయకూడదు. ఇది ఎవరో అంటున్న మాట కాదు. స్వయానా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడే పార్టీ నేతలతో అన్నారంటే జగన్ విషయంలో ఎంత కూటమి ప్రభుత్వం భయపడుతుందన్నది అర్థమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగడానికి కూడా కారణం ఆయనకు తెలుసు. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీకి అంత వేవ్ లోనే 40 శాతం ఓట్లు లభించడాన్ని చంద్రబాబు నాయుడు వంటి అపార రాజకీయ అనుభవం ఉన్న నేత మర్చిపోరు. అందుకే నేతలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు. ఒక్కోసారి కూటమిలో ఉన్నా, మీడియా అండ ఉన్నా ప్రజల తీర్పు ఎలా ఉంటుందన్నది చంద్రబాబుకు తెలుసు. అందుకే చంద్రబాబు జగన్ ను ఎప్పుడూ తక్కువగా అంచనా వేయకుండా పార్టీ నేతలకు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. మరొకవైపు కూటమి విషయంలోనూ ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా స్మూత్ గా డీల్ చేస్తున్నారు. కానీ పార్టీ కార్యకర్తలు మాత్రం ఒంటరిగా పోటీ చేసినా గెలిచే అవకాశాలున్నాయని చెప్పినా చంద్రబాబులో మాత్రం ఆ విశ్వాసం లేదు. పదకొండు సీట్లతో సరిపెట్టుకున్నా జగన్ స్థానికసంస్థల ఎన్నికల్లో క్యాడర్ లను, లీడర్లను ఎలా పరిగెత్తించారో అర్థమవుతుంది. ఓటమితో జగన్ అనేక పాఠాలు నేర్చుకుని ఉంటారు. జగన్ దేనినీ లెక్క చేయరని కూడా తెలుసు. గెలిచినప్పుడు వెంట నడిచేవాళ్లు వేలమంది ఉంటారు. కానీ అధికారం కోల్పోయినప్పుడు, నమ్ముకున్నవాళ్లు దూరమైనప్పుడు, చుట్టూ ప్రత్యర్థులు మోహరించినప్పుడు నిలబడి పోరాడటమే నాయకత్వానికి అసలైన పరీక్ష అని జగన్ కు తెలియంది కాదు. వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో ఎన్నో ఉత్థాన పతనాలను చూశారు. ఒకప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానాన్నే ఎదరించారు. జగన్‌కు రాజకీయంగా ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానంతో విభేదించి, సొంత పార్టీని స్థాపించి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి సక్సెస్ ఫుల్ పొలిటికల్ లీడర్ గా ఎదిగినట్లే ప్రత్యర్థులు కూడా భావిస్తారు. జగన్ కు 2014లో ఓటమి ఎదురైంది. అయినా రాజకీయాలకు దూరం కాలేదు. ప్రజల మధ్యకు వెళ్లారు.

3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశారు. ప్రజల కష్టాలను వింటూ, తన రాజకీయ బలాన్ని పెంచుకుంటూ 2019లో 175 అసెంబ్లీ స్థానాలకు గాను 151 స్థానాలను గెలుచుకున్నారు. ఇప్పుడు పదకొండు సీట్లు ఇచ్చినా, ప్రతివక్ష హోదా లేదని ఆయనను వెక్కిరింపులు చేసినా అది పైపై మాటే. తిరిగి పుంజుకోవడానికి ఆయన ఖచ్చితంగా ఎత్తుగడలు వేరే విధంగా ఉంటాయి. సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడానికి జగన్ ఆఖరి ప్రయత్నం కూడా చేస్తారు. జగన్ చేతిలో మీడియా లేకపోవచ్చు. సోషల్ మీడియా బలంగా ఉంది. ఎన్నికలు సమీపించే తరుణంలో కూటమి ప్రభుత్వం వైసీపీ సోషల్ మీడియా నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదురవుతా యి. అయితే జగన్ కొంత తన వైఖరి మార్చుకోవాల్సి ఉంటుందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. జగన్ రాజకీయ ప్రస్థానానికి ఎండ్ కార్డు పడిందని అనడానికి సీనియర్ టీడీపీ నేతలు ఎవరూ సిద్ధంగా లేరు. అది వాస్తవమే. అందుకే చంద్రబాబు ఎప్పటికప్పుడు జనంలో ఉంటూ, ఇటు క్యాడర్ ను, లీడర్లను అప్రమత్తం చేస్తున్నారు. మరి ప్రజా తీర్పు ఎలా ఉంటుందన్నది అప్పటి పరిణామాలు బట్టి తేలాల్సి ఉంటుంది.

కూటమిలో కలహాల కాపురం



విజయవాడ, నవంబరు 27, వచ్చే ఎన్నికలకు కూటమి విడిపోతుందని కొందరు నమ్ముతున్నారు. కానీ ఆ ధైర్యం కూటమిలోని ఏ పార్టీకి లేదు. ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా జగన్ ఎదుర్కొనాలంటే మూడు పార్టీలు కలసి ఉండాల్సిందే. ఈ విషయం మూడు పార్టీల నాయకత్వానికి తెలుసు. గత 2024 ఎన్నికల్లో అత్యధిక సీట్లు, ఎక్కువ ఓట్లు సాధించామంటే అది టీడీపీ గొప్పతనం కాదు. అలాగే జనసేనతో పొత్తు మాత్రమే కాదు. బీజేపీ అండగా ఉందన్న విషయం అందరికీ తెలుసు. జనసేనకు కూడా తాము కూటమి నుంచి విడిపోయి ఒంటరిగా పోటీ చేసినా, లేకుంటే బీజేపీతో జతకట్టి బరిలోకి దిగినా ఫలితం ఉండదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు స్పష్టమైన అవగాహన ఉంది. పైకి బింకంగా కనపడుతున్నప్పటికీ, జనసేనాని ఎట్టి పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ కూటమి విచ్ఛిన్నం కూడా చూస్తారు. అవసరమైతే కొంత తగ్గుతారు తప్పించి మరోసారి జగన్ కు అధికారం ఇవ్వడానికి పవన్ అంగీకరించరు. జనసేన క్యాడర్ మాత్రం సోషల్ మీడియాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక, పదవుల పంపకం వంటి విషయాల్లో అసంతృప్తిని బయటపెడుతున్నారు. తాము ఒంటరిగా పోటీ చేసినా గెలుస్తామన్న ధీమాతో పోస్టులు పెడుతున్నారు. కానీ బీజేపీకి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఓటు బ్యాంకు చాలా తక్కువ. తన ఓటు బ్యాంకు విషయమూ పవన్ కు తెలుసు. కేవలం సామాజికవర్గం కోణంలోనే ఒంటరిగా బరిలోకి దిగితే 2019 ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని పవన్ కు స్పష్టంగా తెలుసు. అందుకే పవన్ కల్యాణ్ వ్యూహం తనకు వదిలేయాలని, మీరు పనిచేయాలని పదే పదే చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూటమిలో తేడాలు రాకుండా చూస్తున్నారు. చూసుకుంటున్నారు. ఎవరేమనుకున్నా, ఎవరు ఎన్ని మాటలన్నా పవన్ కల్యాణ్ మాత్రం చలించకుండా తాను అనుకున్న దారిలోనే వెళుతున్నారు. ఆయనకు ఓటమి చెందితే ఇతర పార్టీలకంటే అత్యంత ఎక్కువగా నష్టపోయేది తను మాత్రమేనని తెలియంది కాదు. అందుకే పవన్ కల్యాణ్ తగ్గుతున్నారు. కొన్ని చోట్ల నెగ్గుతున్నారు.. బీజేపీ కూడా పవన్ తో కలసి చంద్రబాబును దూరం చేసుకోవాలన్న ప్రయత్నం మాత్రం చేయకపోవచ్చు. ఎందుకంటే దక్షిణాదిలో బీజేపీకి ఇప్పటికీ ఎక్కడా లేదు. కర్ణాటకలో మాత్రమే కొంత అడ్వాంటేజీ ఉంది. తెలంగాణలోనూ అధికారంలోకి రావడానికి కష్టపడుతున్నా అంత సులువు కాదన్నది కమలం పార్టీకి తెలుసు. పోనీ ఆంధ్రప్రదేశ్ లో పవన్ తో ఒక్కరితో కలసి వెళితే అధికారంలోకి వస్తామని, కనీసం పార్లమెంటు స్థానాలు వస్తాయన్న నమ్మకం లేదు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి పార్లమెంటు స్థానాలే ముఖ్యం. అందుకే అతి పెద్ద పార్టీ అయిన, గరిష్ట ఓటు బ్యాంకు, క్షేత్రస్థాయిలో క్యాడర్ కలిగినటీడీపీని బీజేపీ కేంద్ర నాయకత్వం వదులుకోదు. పవన్ తో ముందుకు వెళ్లే ఆలోచన కూడా చేయదు. ఇక టీడీపీ కూడా అంతే. తాను ఒంటరిగా పోటీ చేస్తే మరోసారి ఓటమి తప్పదని చంద్రబాబుకు తెలియంది కాదు. జగన్ కు చంద్రబాబు మరో అవకాశం కూడా ఇవ్వడానికి చంద్రబాబు ఇష్టపడరు. అందుకే కూటమి వచ్చే ఎన్నికల నాటికి విడిపోతుందని భావిస్తున్న వారు కంటున్న కలలు మాత్రం నిజం కావు

గ్రామాల్లోనూ.. కూటమే

ఒంగోలు, నవంబరు 27, పట్టణాల్లో కాకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో తమ పార్టీకి తిరుగులేని పట్టు ఉందని చెప్పుకునే వైసీపీ అసలు బలం ఇప్పుడు జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో బట్టబయలవుతోంది. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు,జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసిన వైసీపీ తాజాగా జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కనీసం 25 శాతం స్థానాలను కూడా దాటలేక చతికిలపడింది. ఏకగ్రీవమైన పంచాయతీల నుంచి పోలింగ్ జరిగిన స్థానాల వరకు దాదాపు అన్ని చోట్లా కూటమి మద్దతుదారులు, ముఖ్యంగా టీడీపీ బలపరిచిన అభ్యర్థులే ఏకపక్ష విజయాలను సొంతం చేసుకుంటున్నారు.నిజానికి గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికారికంగా పార్టీల గుర్తులపై కాకుండా, పార్టీలకు అతీతంగా జరుగుతాయి. అయితే,క్షేత్రస్థాయిలో మాత్రం ప్రతి అభ్యర్థి వెనుక ఏదో ఒక ప్రధాన రాజకీయ పార్టీ అండదండలు ఉండటం సర్వసాధారణం. ముఖ్యంగా మండల కేంద్రాలు, పెద్ద జనాభా కలిగిన మేజర్ పంచాయతీల్లో అచ్చం అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా పార్టీల పరంగానే హోరాహోరీ ప్రచారం నిర్వహిస్తారు. స్థానిక అంశాలు, కుల సమీకరణాలు కీలక పాత్ర పోషించినప్పటికీ, గ్రామాల్లో ప్రజలను ప్రభావితం చేయగల బలమైన నాయకత్వం ఏ పార్టీలో ఉందో ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.తొలి విడత ఎన్నికలు జరిగిన 3,949 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 750కి పైగా స్థానాలు ఏకగ్రీవం కాగా, అందులో సింహభాగం టీడీపీ మద్దతుదారుల ఖాతాలోనే చేరాయి. ఇక పోలింగ్ జరిగిన 3,200కు పైగా పంచాయతీల ఫలితాలను పరిశీలిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేజర్ పంచాయతీల్లో కేవలం రెండు మూడు చోట్ల తప్ప, మిగిలిన మేజర్ పంచాయతీలన్నింటినీ టీడీపీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారు. వైసీపీ కంచుకోటలుగా చెప్పుకునే రాయలసీమ జిల్లాల్లో సైతం ఆ పార్టీ మద్దతుదారులు గెలవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అయినా అరకొర ఫలితాలే వచ్చాయి.గ్రామీణ స్థాయిలో ఈ స్థాయి వైఫల్యానికి వైసీపీ అధినాయకత్వం అనుసరిస్తున్న తీరే ప్రధాన కారణమని భావిస్తున్నారు. ఒకవైపు అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏపీలో కంటే బెంగళూరులోనే ఎక్కువ సమయం గడుపుతూ క్షేత్రస్థాయి క్యాడర్‌కు దూరంగా ఉండటం, మరోవైపు స్థానిక నేతలకు అండగా నిలిచే నాథుడు లేకపోవడంతో వైసీపీ శ్రేణుల్లో పూర్తిస్థాయి నైరాశ్యం అలుముకుంది. దీనికి తోడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో వేగవంతమైన మౌలిక సదుపాయాల కల్పన గ్రామీణ ఓటర్లను అధికార పక్షం వైపు మొగ్గు చూపేలా చేశాయి.మొత్తంగా చూస్తే, తొలి విడత పంచాయతీ ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూటమి ఆధిపత్యాన్ని మరోసారి రుజువు చేశాయి.పట్టణ ఓటర్లతో పాటు గ్రామీణ ఓటర్లు కూడా వైసీపీని పూర్తిగా తిరస్కరిస్తున్నారన్న సంకేతాలు ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా వెలువడ్డాయి. నవంబర్ 29, డిసెంబర్ 2 తేదీల్లో జరగనున్న రెండో, మూడో విడత పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ట్రెండ్ కొనసాగితే?గ్రామీణ స్థాయిలోనూ వైసీపీ పునాదులు పూర్తిగా కదిలిపోవడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పనుల పురోగతి -ఏడీబీ బ్యాంకు సంతృప్తి..

అమరావతి, నవంబరు 27, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనులు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రశంసలు అందుకుంటున్నాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు , ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది. ప్రాజెక్టుల అమలు తీరు, నిధుల వినియోగం, భవిష్యత్ కార్యాచరణపై సీఆర్డీఏ , ఏడీసీఎల్ ఉన్నతాధికారులతో బృందం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాజధాని నిర్మాణ ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతుండటంపై ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు రాజధానిలోని పలు కీలక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. వైకుంఠపురం పంపింగ్ స్టేషన్‌తో పాటు భవిష్యత్తులో రివర్‌ఫ్రంట్‌గా అభివృద్ధి చేయనున్న కృష్ణా నదీ తీర ప్రాంతాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, కృష్ణా కరకట్ట ఈ-1 రోడ్డు, మందడం పంచాయతీ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను, రాజధానికి అత్యంత కీలకమైన సీడ్ యాక్సిస్ ఈ-3 రహదారి రెండు,మూడు విడతల పనుల స్థితిగతులను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కేవలం నిర్మాణ పనుల వేగమే కాకుండా, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నిబంధనల ప్రకారం అమలవుతున్న సామాజిక,పర్యావరణ ప్రమాణాలపైనా బృందం ప్రత్యేక దృష్టి సారించింది. పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు , సామాజిక భద్రతా ప్రమాణాలను ప్రతినిధులు తనిఖీ చేశారు. ముఖ్యంగా రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి సీఆర్డీఏ యంత్రాంగం చేపడుతున్న చర్యలపై ఆరా తీసి, స్థానిక రైతుల ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యతను అభినందించారు.ఈ పర్యటనలో భాగంగా నిధుల విడుదల ప్రక్రియ, తదుపరి దశ ప్రాజెక్టుల రోడ్‌మ్యాప్‌పై అధికారులతో స్పష్టమైన అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. అమరావతి అభివృద్ధి పనుల నాణ్యత , పారదర్శకత పట్ల ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేయడం రాజధాని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనుందని, తదుపరి విడత నిధుల విడుదలకు మార్గం సుగమం కానుందని సీఆర్డీఏ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

సిక్కోలులో ఎవరి వ్యూహం వర్క్ అవుతుందో..

శ్రీకాకుళం, నవంబరు 27, దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత శ్రీకాకుళం నగరపాలక సంస్థ తొలిసారిగా ప్రత్యక్ష మేయర్ ఎన్నికలకు సిద్ధమైంది. మొత్తం 60 డివిజన్లు కలిగిన ఈ కార్పొరేషన్‌లో 30న ఫలితాలు వెలువడనున్నాయి. మహిళలకు కేటాయించిన ఈ మేయర్ పీఠం కోసం ఎన్డీయే కూటమి తరఫున జనసేన అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధారాణి, వైసీపీ తరఫున మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రధానంగా తలపడుతున్నారు. ఇక్కడ అభ్యర్థుల మధ్య పోటీ కంటే, జిల్లా రాజకీయాలను నాలుగు దశాబ్దాలుగా శాసిస్తున్న కింజరాపు అచ్చెన్నాయుడు, ధర్మాన ప్రసాదరావుల రాజకీయ ప్రతిష్ఠకు ఇది అసలు సినలు వరీక్షగా మారింది.వైసీపీ అభ్యర్థి గుండ లక్ష్మీదేవికి శ్రీకాకుళం నగర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ మంత్రి దివంగత గుండ అప్పలసూర్యనారాయణ సతీమణిగా, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం,నగరంలోని ప్రతి గల్లీలో ఉన్న పరిచయాలు ఆమెకు ప్రధాన బలం. ముఖ్యంగా యాదవ, శ్రీశయన, వైశ్య సామాజిక వర్గాల్లో గుండ కుటుంబానికి ఉన్న పట్టు కలిసివచ్చే అంశం. మరోవైపు, కూటమి అభ్యర్థి దానేటి రాధారాణి జిల్లాలో ప్రముఖ వైద్యురాలిగా పేరున్న జనసేన నేత డాక్టర్ దానేటి శ్రీధర్ సతీమణి. విద్యావంతురాలైన వైద్యురాలిగా క్లీన్ ఇమేజ్, కాళింగ సామాజిక వర్గ ఓటు బ్యాంకు ఆమెకు బలంగా ఉన్నప్పటికీ, ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాలకు ఆమె పూర్తిగా కొత్త కావడం, నగరంలో జనసేనకు సొంత క్యాడర్ పరిమితంగా ఉండటం ఆమె ముందున్న ప్రధాన సవాళ్లు. సిటీలో టీడీపీకి సంప్రదాయబద్ధంగా బలమైన క్యాడర్, ఓటు బ్యాంకు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే గొండు శంకర్‌కు పట్టణంలో మంచి పట్టుంది. అయితే,పొత్తులో భాగంగా ఈ మేయర్ సీటును జనసేనకు కేటాయించడంతో ప్రారంభంలో టీడీపీ ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఇదే అదునుగా భావిస్తున్న వైసీపీ?టీడీపీలోని అసంతృప్త వర్గాలను తమవైపు తిప్పుకోవడంతో పాటు, గతంలో పార్టీ మారినప్పటికీ గుండ కుటుంబంతో సత్సంబంధాలు ఉన్న నేతల మద్దతు కూడగట్టుకుని జిల్లా కేంద్రంలో పాగా వేయాలని పక్కా లెక్కలతో ముందుకు వెళ్తోంది.ప్రచార పర్వంలో ఇరు శిబిరాల ముఖ్యనేతలు తమ సర్వశక్తులూ ఒడ్డారు. ఒకవైపు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, టీడీపీజనసేనబీజేపీ నేతల మధ్య పూర్తి సమన్వయం కుదిర్చేందుకు క్షేత్రస్థాయిలో వ్యూహాలు రచించారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ సైతం పాత విభేదాలను పక్కనపెట్టి రాధారాణి గెలుపు బాధ్యతను తన భుజాన వేసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మరోవైపు, వైసీపీ తరఫున మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నీ తానై వ్యవహరిస్తూ, వరుస సమావేశాలతో క్యాడర్‌ను ఉత్సాహపరుస్తూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారాన్ని హోరెత్తించారు.ప్రస్తుతం ఇరు పార్టీల మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నప్పటికీ, కూటమి అభ్యర్థి దానేటి రాధారాణికి స్వల్ప ఎడ్జ్ కనిపిస్తోంది.

వైకుంఠ ద్వార దర్శనాల టికెట్లు, టోకెన్ల విడుదల వివరాలు

నవంబర్ 28న శ్రీవాణి టికెట్లు, 30న రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల

డిసెంబర్ 1 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల ఈ-డిప్ నమోదు

తిరుమల, తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి వివిధ దర్శన టికెట్లు, టోకెన్ల విడుదల తేదీల వివరాలు ఇలా ఉన్నాయి. – నవంబర్ 28: ఉదయం 10 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్ల కోటా విడుదల. – నవంబర్ 30: ఉదయం 10 గంటలకు రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల. – డిసెంబర్ 1 నుంచి 5 వరకు: ఉదయం 10 గంటల నుంచి డిసెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వైకుంఠ ఏకాదశి, ద్వాదశి తొలి రెండు రోజులకు సంబంధించిన స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు ఈ-డిప్‌లో నమోదు చేసుకోవచ్చు. – డిసెంబర్ 7: మధ్యాహ్నం 3 గంటలకు ఈ-డిప్ ద్వారా స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల కేటాయింపు. – డిసెంబర్ 8: ఉదయం 10 గంటలకు దాతల దర్శన కోటా టికెట్ల విడుదల.వైకుంఠ ఏకాదశి, ద్వాదశి తొలి రెండు రోజులైన డిసెంబర్ 20, 21 తేదీల్లో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేయడం జరిగింది. ఈ రెండు రోజుల్లో అధిక సంఖ్యలో సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లను ఈ-డిప్ విధానం ద్వారా ఆన్‌లైన్‌లో కేటాయించనున్నారు.

ఈ వాకింగ్ రూల్? తెలుసా..? ఇలా చేస్తే గుండె జబ్బులు అస్సలు రావు..!



ప్రస్తుతం చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరూ గుండెపోటు బారిన పడుతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్ల కారణంగా గుండెపోటు బారిన పడుతున్న యువత సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దాంతోపాటు ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ క్రమంలో గుండె జబ్బులను తగ్గించుకునేందుకు నడక మంచిదని వైద్యులు చెబుతున్నారు. జిమ్ ల కన్నా నడక అత్యంత విలువైన సాధనం అని వివరిస్తున్నారు. నడకతో పాటు చిన్నపాటి వ్యాయామాలు శరీరంలో భారీ మార్పులు తీసుకొస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా ట్రెండింగ్ లో ఉన్న నడక పద్ధతి చాలా ఉపయోగకరమైనదని వైద్యులు వివరిస్తున్నారు. ఈ వ్యాయామం సులభమైనదని.. అలాగే సమర్థవంతమైన ఫిట్ నెస్ సీక్రెట్ అని చెబుతున్నారు. ఈ వ్యాయామం కారణంగా బరువు తగ్గడంతోపాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగవుతుందని వివరిస్తున్నారు. " ఎందుకు వస్తుందో తెలుసా..?" ఇక 6-6-6 నడక పద్ధతి అంటే.. 60 నిమిషాల నడక అనగా.. రోజులో ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 6 గంటలకు 60 నిమిషాలు చురుకుగా నడవాలి. అలాగే 6 నిమిషాల వార్మ్-అప్ అంటే నడక ప్రారంభించే ముందు 6 నిమిషాల పాటు నెమ్మదిగా వార్మ్-అప్ చేయాలి. ఇది శరీరాన్ని వ్యాయామానికి సిద్ధం చేస్తుంది. ఆ తర్వాత 6 నిమిషాల కూల్-డౌన్ అనగా నడక ముగిసిన తర్వాత 6 నిమిషాలు నెమ్మదిగా నడవాలి. ఇది గుండె వేగాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ విధానాన్ని డెయిలీ పాటిస్తే గుండెజబ్బులు దరిచేరవని వైద్యులు చెబుతున్నారు.

దాల్చిన చెక్క పాలతో ఇన్ని లాభాలా – దెబ్బకు షుగర్ లెవల్స్ నియంత్రణలో..!!



దాల్చిన చెక్క. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్క ఘాటుగా ఉంటుంది. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దాల్చిన చెక్కను తీసుకుంటే వలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కానీ ఘాటుగా ఉంటుంది కాబట్టి దీన్ని నేరుగా తినలేరు. అయితే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త దాల్చిన చెక్క పొడిని కలిపి తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. షుగరు లెవల్స్ ను నియంత్రణలో ఉంచుతాయి. దాల్చిన చెక్క పాలను తీసుకోవటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్క పాలను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దాల్చిన చెక్క వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. టైప్ 2 డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క పాలను సేవిస్తే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. పాలలో, దాల్చిన చెక్కలో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. దాల్చిన చెక్క పొడి కలిపిన పాలను తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. రాత్రి పూట దాల్చిన చెక్క పాలను సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. అలాగే దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఈ పాలను రోజూ సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. దాల్చిన చెక్క పాలలో సినమాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరం లోపల, బయట ఉండే వాపులు తగ్గిపోతాయి. అయితే గర్భిణీలు, అలర్జీలు ఉన్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బెస్ట్ ఆప్షన్ ఏది అనేది ఇప్పుడే తెల్సుకోండి

మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేటి కాలంలో, ప్రజలు తమ ఆహారపు అలవాట్ల పట్ల మరింత శ్రద్ధ చూపుతున్నారు. శుద్ధి చేసిన తెల్ల చక్కెరను తగ్గించి, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలనే ధోరణి పెరుగుతోంది. ఈ ప్రత్యామ్నాయాలలో బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ ప్రముఖమైనవి. రెండూ ఒకే విధంగా కనిపించినా, తీపిని అందించినా, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వేర్వేరుగా ఉంటాయి. ఈ తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా సరైన ఎంపిక చేసుకోవచ్చు. బెల్లం పొడి.. చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసిన సహజ స్వీటెనర్. దీనిని రసాయనికంగా శుద్ధి చేయరు. కాబట్టి ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు అలాగే ఉంటాయి. దీనికి కొద్దిగా మట్టి రుచి ఉంటుంది. ఇది సాధారణంగా మన వంటకాలు, స్వీట్లు, టీలలో



ఉపయోగిస్తారు.' బ్రౌన్ షుగర్ అనేది తెల్ల చక్కెర, బెల్లం పాకంతో (మొలాసిస్) కలిపిన మిశ్రమం. మొలాసిస్ వల్ల దీనికి తేలికపాటి క్యారమెల్ రుచి వస్తుంది. ఇది తెల్ల చక్కెర కంటే తక్కువ శుద్ధి చేసినప్పటికీ.. బెల్లం పొడిలా ఎక్కువ పోషకాలు ఇందులో ఉండవు. పోషక విలువలు పోల్చి చూస్తే.. బెల్లం పొడిలో తక్కువ మొత్తంలో ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. బ్రౌన్ షుగర్ ఎక్కువగా ఖాళీ కేలరీలను అందిస్తుంది. మొలాసిస్ నుండి చాలా తక్కువ ఖనిజాలు మాత్రమే లభిస్తాయి. తీపితో పాటు అదనపు పోషణ కావాలంటే బెల్లం పొడి మంచి ఎంపిక. బరువు తగ్గడానికి ఏది మంచిది? బెల్లం పొడి గానీ, బ్రౌన్ షుగర్ గానీ బరువు తగ్గడానికి మ్యాజిక్ సొల్యూషన్ కాదు. రెండింటిలోనూ కేలరీలు అధికంగా ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవాలి. బ్రౌన్ షుగర్ తో పోల్చితే– బరువు తగ్గాలనుకునే వారికి ఇది కొద్దిగా బెటర్ ఆప్షన్ అన్నమాట్ కావాలంటే బెల్లం పొడిని ఎంచుకోండి. బేకింగ్ లేదా డెజర్ట్‌ల కోసం రుచిని ఇష్టపడితే బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు. శుద్ధి చేసిన తెల్ల చక్కెర కంటే బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ రెండూ మెరుగైనవే. బెల్లం పొడిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారు జగ్గేరి పౌడర్ ను ఎంచుకోవడం ఉత్తమం.

విటమిన్– బి12 లోపం లక్షణాలు– జాగ్రత్తలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్..!!



మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పర్చటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. బీ12 లోపం సరి చేసుకొనే విషయం లో నిర్లక్ష్యం చేస్తే ప్రాణం మీదకు తెచ్చుకోవటమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విటమిన్ బీ12 శరీరంలో జీవక్రియల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. మాంసాహారాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. బీ12 లోపం ఉంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది.ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, మష్రూమ్‌లు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

కోడి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..?



గుడ్డు సంపూర్ణ పోషకాహారంగా వైద్యులు చెబుతారు. గుడ్డులో ప్రొటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్ తో పాటుగా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్లనే వైద్యులు కూడా రోజుకో గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. ఈ కారణంతోనే చాలా మంది బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ లో ఉడికించిన గుడ్డును మరికొందరు ఆమ్లెట్ రూపంలో తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. మరి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..? మీకు తెలుసా..? శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు గుడ్డులో చాలా ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే గుడ్డును సంపూర్ణ పోషకాహారమని నిపుణులు అంటారు. కనీసం రోజుకు ఒక్క కోడి గుడ్డు అయినా తినాలని సూచిస్తుంటారు. డైలీ ఉడకబెట్టిన గుడ్డును తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే గుడ్లను ఎంతసేపు ఉడికిం చాలని చాలామందికి సందేహం ఉంటుంది. అయితే గుడ్డును 4 నుంచి 6 నిమిషాలు ఉడికిస్తే పై పొర లైట్ గా గట్టిపడుతుంది. లోపలి పచ్చసొన మాత్రం జిగురులా ఉంటుంది. జపాన్ లో ఇలా తింటారు.“ ఇక గుడ్డును 7 నుంచి 9 నిమిషాల పాటు ఉడికిస్తే మీడియమ్ బాయిలింగ్ అంటారు. తెల్లసొన ఉడుకుతుంది. పచ్చసొన కొద్దిగా ఉడికిక్రీమీగా మారుతుంది. దీంట్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. సలాడ్స్ లో అధికంగా వాడతారు. ఇక గుడ్డును 10-12 నిమిషాలు ఉడికిస్తే దాన్ని హార్డ్ బాయిలింగ్ అంటారు.

పచ్చళ్ళు తెగ తింటున్నారా? అయితే ఈ రోగాలు పక్కా.. రాసుకోండి!

చాలామంది నిలువ పచ్చళ్లను ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే విపరీతంగా పచ్చళ్ళను తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు అధిక వినియోగం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. రుచికరంగా ఉన్నాయని పచ్చళ్ళు పదేపదే తినేవారు ఆరోగ్యం విషయంలో అలర్ట్ అవ్వాల్సిందేనని, తమ అలవాట్లు మార్చుకోవలసినదేనిని హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు ఎక్కువ తింటే అనారోగ్యాలు పచ్చళ్ళు వినియోగం కారణంగా మన శరీరంలో అధికస్థాయిలో సోడియం చేరుతుంది. ఇది మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. నిలువ పచ్చడిలో ఉండే అధిక సోడియం కారణంగా హైపర్ టెన్షన్ తో పాటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక పచ్చళ్లలో కాస్త నూనెను కూడా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి, బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం ఆరోగ్యంగా ఆరోగ్యాన్ని ఆరోగ్య ఆరోగ్యానికి రాజకీయ పుస్తకాలు భారతీయ సంగీత సాధనాలు పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలతో సమస్యలు పచ్చళ్ళు ఎక్కువగా తినేవారిలో అందులో ఉప్పు ఎక్కువగా ఉండటం వలన కిడ్నీల పనితీరుపైన భారం పడుతుంది. పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత మైన సమస్యలు వస్తాయి. కడుపు, పేగుపూతలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.



అంతేకాదు పచ్చళ్ళు ఎక్కువ తినేవారిలో పోషకాహార లోపం ఏర్పడుతుంది. పచ్చళ్లలో వేసే పదార్థాలు శరీరానికి ఏమాత్రం పోషకాలను ఇవ్వవు. పైపెచ్చు ఇవి ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. నిల్వ పచ్చడికి ప్రత్యామ్నాయం ఇదే నిలవ పచ్చడిని తినడం బదులు అప్పటికప్పుడు నూరుకునే పచ్చళ్లను చేసుకుని తింటే మంచిది. వీటిలో సోడియం తక్కువ ఉంటుంది. ఇంట్లో మనం ఎప్పటికప్పుడు పచ్చడి తయారు చేసుకుని తినడం ఇష్టంగా తినే వారికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.

స్పోర్ట్స్ న్యూస్

టీ20 ప్రపంచ రికార్డు సృష్టించిన జయదేవ్ ఉనాద్కత్



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (ఎస్ఎంఏటీ) 2026?27లో సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనాద్కత్ బ్యాట్‌తో అరుదైన ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. గురువారం ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో తమిళనాడుతో జరిగిన లీగ్ మ్యాచ్‌లో 11వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన ఉనాద్కత్ 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 40 పరుగులు చేశాడు. పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో 11వ స్థానంలో వచ్చిన బ్యాటర్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే కావడం విశేషం. గతంలో బిగ్ బాష్ లీగ్‌లో డానీ బ్రిగ్స్ (35 నాటౌట్) పేరిట ఉన్న రికార్డును ఉనాద్కత్ అధిగమించాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తమిళనాడుతో సౌరాష్ట్ర తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు 20 ఓవర్లలో 8 వికెట్లకు 192 పరుగులు చేసింది. సన్నీ సంధూ (44), ఆండ్రే సిద్ధార్థ్ (38), సచిన్ (37), రాజ్‌కుమార్ (36) రాణించారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన సౌరాష్ట్ర టాప్, మిడిల్ ఆర్డర్ కుప్పకూలి 92 పరుగులకే 9 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ఉనాద్కత్.. చేతన్ సకార్యా (21 నాటౌట్)తో కలిసి 10వ వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు.టీ20ల్లో చివరి వికెట్‌కు ఇది సంయుక్తంగా రెండో అత్యధిక భాగస్వామ్యం (పీఎస్ఎల్‌లో గ్రాంట్ ఇలియట్, జుల్ఫికర్ బాబర్ 63 పరుగులు అగ్రస్థానం). ఉనాద్కత్ పోరాడినా సౌరాష్ట్ర 16.4 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటై 38 పరుగుల తేడాతో ఓడింది. ఈ ఓటమితో సౌరాష్ట్ర సూపర్ లీగ్ ఆశలు గల్లంతయ్యాయి. కాగా, టీ20ల్లో 11వ స్థానంలో భారత బ్యాటర్ల అత్యధిక స్కోరు రికార్డు (మునాఫ్ పటేల్ – 23)తో పాటు ముస్తాక్ అలీ ట్రోఫీ రికార్డు (పంకజ్ జైస్వాల్, ప్రశాంత్ సోలంకి – 23) కూడా ఉనాద్కత్ ఖాతాలో చేరింది. ఇతడు చివరిగా టీమిండియా తరపున నాలుగేళ్ల కిందట మ్యాచ్ ఆడాడు.

రెండో టెస్టులోనూ దక్కని చోటు.. సిరాజ్ ఏడుస్తున్నాడా?..

భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల్లోనూ అవకాశం దక్కలేదు. వరుసగా అవకాశాలు కోల్పోతున్న సిరాజ్.. డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు కనిపించిన దృశ్యాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సన్‌గ్లాసెస్ వెనుక తన భావోద్వేగాలను దాచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కనిపించడంతో మాజీ క్రికెటర్లు మురళీ కార్తీక్, అజింక్య రహానె స్పందించారు.భారత మాజీ క్రికెటర్లు మురళీ కార్తీక్, రహానె రెండో టెస్టు మ్యాచ్ విశ్లేషణ చేస్తున్నారు. ఈ సందర్భంగా కెమెరాలో సిరాజ్‌కు సంబంధించిన ఒక క్లిప్ కనిపించింది. ఆ దృశ్యాలను చూసిన మురళీ కార్తీక్.. 'సిరాజ్ ఏడుస్తున్నాడా?' అని ప్రశ్నించాడు. దీనికి రహానే స్పందిస్తూ.. 'చూస్తుంటే అలానే అనిపిస్తోంది. కానీ కచ్చితంగా చెప్పలేం' అన్నట్లుగా సైగ చేశాడు. సిరాజ్ చాలా భావోద్వేగాలు కలిగిన వ్యక్తి అని, అతడి ముఖంలో ఆ బాధ కనిపిస్తోందని కార్తీక్ వ్యాఖ్యానించాడు.సిరాజ్‌ను తుది జట్టు నుంచి తప్పించడంపై మురళీ కార్తీక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'జట్టు నుంచి తప్పిస్తే బాధ కలగడం సహజం. కొంతమంది ఆటగాళ్లు దాన్ని సాధారణంగా తీసుకుంటారు. మరికొందరు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆడాలనుకుంటారు. ఆరోగ్యం బాగోలేకపోయినా మైదానంలోకి దిగి తమ శక్తినంతా ధారపోస్తారు. సిరాజ్ కూడా అలాంటి బౌలర్‌లాగే కనిపిస్తున్నాడు.



ఇప్పటివరకు అతడి గణాంకాలు, ప్రదర్శనను చూస్తే ఆశ్చర్యంగా ఉంది. అతడి ఫామ్ బాగోలేదని భావిస్తున్నారా? నెట్స్‌లో బౌలింగ్ సరిగా చేయడం లేదా? టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచన ఏంటో నాకు తెలియదు. కానీ అతడిని ఆడించే ఉద్దేశమే లేకపోతే అసలు పర్యటనకు ఎందుకు తీసుకురావాలి? జట్టులోకి ఎంపిక చేసి బెంచ్‌కే పరిమితం చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి?' అంటూ కార్తీక్ ఘాటుగా ప్రశ్నించాడు.

11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి విధ్వంసం.. భారత వెటరన్ క్రికెటర్ వరల్డ్ రికార్డు

భారత వెటరన్ క్రికెటర్ జయదేవ్ ఉనద్కత్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. 11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరఫున ప్రాతినిధ్యం వహించిన జయదేవ్.. చివరి వికెట్‌గా క్రీజులోకి వచ్చి 26 బంతుల్లోనే 40 పరుగులు చేశాడు. దీంతో పురుషుల క్రికెట్‌లో 11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు.ఈ క్రమంలో ఇంగ్లండ్ ఆటగాడు డ్యానీ బ్రిగ్స్ పేరిట ఉన్న రికార్డును ఉనద్కత్ అధిగమించాడు. 2020 డిసెంబర్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున హోబర్ట్ హరికేన్స్‌పై బ్రిగ్స్ 18 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేశాడు. ఇప్పటివరకు నంబర్ 11 బ్యాటర్‌గా డ్యానీదే అత్యధిక స్కోరుగా ఉండేది. తాజాగా ఉనద్కత్ 40 పరుగులతో ఆ రికార్డును బద్దలు కొట్టాడు.తమిళనాడుపై 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌరాష్ట్ర ఒక దశలో 92 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. అలాంటి పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన ఉనద్కత్.. చేతన్ సకారియాతో కలిసి అద్భుత పోరాటం చేశాడు. కేవలం 26 బంతుల్లో 40 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఉనద్కత్, చేతన్ సకారియా కలిసి పదో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. టీ20 క్రికెట్‌లో చివరి వికెట్‌కు నమోదైన అత్యధిక భాగస్వామ్యాల్లో ఇది సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచింది. 2021లో పనామా తరఫున ఖెంగర్ అహిర్, నికుంజ్ అహిర్ కూడా అర్జెంటీనాపై పదో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. ఈ జాబితాలో 2016 పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్ తరఫున గ్రాంట్ ఇలియట్, జుల్ఫికర్ బాబర్ నెలకొల్పిన 63 పరుగుల భాగస్వామ్యమే ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. సకారియా 21 పరుగులతో అజేయంగా నిలవగా.. చివరకు సన్నీ సంధు బౌలింగ్‌లో ఉనద్కత్ ఔటయ్యాడు. దీంతో సౌరాష్ట్ర 16.4 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. తమిళనాడు 38 పరుగుల తేడాతో విజయం సాధించింది.



భారత్‌తో రెండో టెస్టు: ముగిసిన తొలిరోజు ఆట.. కివీస్ స్కోర్ 246/5



భారత్–న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి 85 ఓవర్లలో కివీస్ 5 వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. క్రీజులో టామ్ బ్లండెల్(53×), గ్లెన్ ఫిలిప్స్(36×) కొనసాగుతున్నారు. ఓపెనర్ టామ్ లాథమ్(59) హాఫ్ సెంచరీ చేసి ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కాన్వే(31), నికోల్స్(16), డారిల్ మిచెల్(31) పర్వాలేదనిపించారు. రచిన్ రవీంద్ర(0) విఫలమయ్యారు.భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, వాషింగ్టన్ సుందర్ తలొక వికెట్ చొప్పున పడగొట్టారు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఒక్క వికెట్ కూడా పడకపోవడం గమనార్హం.

బుమ్రా చెత్త రికార్డు.. 38 ఓవర్లు వేసినా వికెట్ నిల్!



క్రైస్ట్‌చర్చ్ వేదికగా న్యూజిలాండ్, భారత్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు శుక్రవారం ప్రారంభమైంది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి కివీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. టామ్ బ్లండెల్ (53) అజేయ అర్ధశతకం సాధించగా, గ్లెన్ ఫిలిప్స్ (36) క్రీజులో ఉన్నారు. కెప్టెన్ టామ్ లాథమ్ (59) అర్ధసెంచరీ సాధించాడు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2 వికెట్లు తీయగా, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, వాషింగ్టన్ సుందర్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఓ చెత్త రికార్డును నమోదు చేశాడు.2021 డబ్ల్యూటీసీ ఫైనల్ తర్వాత ఒక టెస్టు సిరీస్‌లో వికెట్ తీయకుండా ఎక్కువ ఓవర్లు వేయడం ఇదే కావడం గమనార్హం. ఆనాటి డబ్ల్యూటీసీ ఫైనల్లో బుమ్రా 36 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇప్పటివరకు 38 ఓవర్లు వేసి కనీసం ఒక వికెట్ తీయకుండా ఆ చెత్త రికార్డును అధిగమించాడు. వెల్లింగ్టన్ టెస్టులో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో తొలి ఓవర్‌లోనే వికెట్ తీసిన బుమ్రా ఆ తర్వాత 19 ఓవర్లలో మరో వికెట్ పడగొట్టలేకపోయాడు.తొలి సెషన్‌లో ఓపెనర్ల దూకుడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా.. తొలి సెషన్‌లో న్యూజిలాండ్ ఓపెనర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. కాన్వే, టామ్ లాథమ్ కలిసి తొలి వికెట్‌కు 77 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే గుర్నూర్ బ్రార్ కాన్వేను ఔట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. రెండో సెషన్‌లో మాత్రం భారత బౌలర్లు విజృంభించారు. టీ విరామం అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్లు జోరును ప్రదర్శించారు. డారిల్ మిచెల్ (31) ఔటైనప్పటికీ, టామ్ బ్లండెల్ అజేయ అర్ధ శతకంతో పాటు ఆఖర్లో గ్లెన్ ఫిలిప్స్ కూడా ధాటిగా ఆడాడు. దీంతో కివీస్ 5 వికెట్ల నష్టానికి 246 పరుగులతో తొలి రోజు ఆటను ముగించింది.

ఆటలో బేసిక్స్ మర్చిపోకూడదు.. రిషభ్ పంత్ తప్పిదాన్ని విశ్లేషించిన అశ్విన్!



టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పై మాజీ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. న్యూజిలాండ్‌తో రెండో టెస్టు తొలి రోజు ఆటలో పంత్ ఓ క్యాచ్‌ను అందుకోలేకపోవడానికి సాంకేతిక కారణాన్ని వివరించాడు. వికెట్ కీపింగ్‌లో పాటించాల్సిన కనీస ప్రాథమిక సూత్రాలను పంత్ సరిగ్గా అనుసరించలేదని తమిళ కామెంటేటర్లు చేసిన విశ్లేషణను అశ్విన్ ప్రశంసించాడు.న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా వేసిన బంతిని డారిల్ మిచెల్ మిడ్ వికెట్ దిశగా పుల్ చేయబోయాడు. అయితే బంతి బ్యాట్‌కు సరిగ్గా తగలకుండా గ్లవ్స్‌కు తాకి వికెట్ కీపర్ వెనుకకు వెళ్లింది. పంత్ గాల్లోకి ఎగిరి బంతిని అందుకునేందుకు ప్రయత్నించినప్పటికీ క్యాచ్ పట్టలేకపోయాడు. ఇది కష్టమైన అవకాశమే అయినప్పటికీ.. పంత్ పొజిషనింగ్‌లో లోపాన్ని తమిళ కామెంటేటర్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌లో పంచుకున్న అశ్విన్.. తమిళ కామెంటేటర్ల విశ్లేషణను ప్రత్యేకంగా అభినందించాడు.'తమిళ కామెంటరీ చాలా అద్భుతంగా ఉంది. ఇది ఒక ఆటగాడిని వ్యక్తిగతంగా విమర్శించే విషయం కాదు. అసలు సమస్య, ప్రాథమిక నైపుణ్యాల లోపం గురించి మాట్లాడుతున్నాం. బౌలర్ బంతిని విడుదల చేసే సమయానికి వికెట్ కీపర్ పొజిషన్‌లోకి రాలేదు. అందుకే క్యాచ్ కోసం గాల్లోకి ఎగిరే సమయంలో బ్యాలెన్స్ కోల్పోయాడు. ఈ స్థాయి క్రికెట్‌లో ఇలాంటి ప్రాథమిక అంశాలు తప్పనిసరిగా పాటించాలి. వాటిలో రాజీ పడకూడదు. ఈ విషయంలో పంత్ బేసిక్స్ మర్చిపోయినట్లు అనిపించింది' అని అశ్విన్ పేర్కొన్నాడు.

కివీస్‌తో రెండో టెస్టు.. జడేజాను ఎందుకు పక్కన పెట్టారు: గావస్కర్

ఇంటర్నెట్ డెస్క్: న్యూజిలాండ్–భారత్ జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా తుది జట్టు ఎంపికపై భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అసంతృప్తి చేశాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను ఎందుకు పక్కన పెట్టారని మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించాడు. అందరూ సిరాజ్‌ను ఎంపిక చేయకపోవడం గురించే మాట్లాడుతున్నారని, జడేజా విషయాన్ని ఎవరూ ప్రస్తావించడం లేదని వెల్లడించాడు.'ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ప్రస్తుత సైకిల్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో జడేజా మూడో స్థానంలో ఉన్నాడు. నాలుగు, ఐదో రోజు బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై కూడా బంతిని అద్భుతంగా టర్న్ చేయగల సామర్థ్యం జడేజాకు ఉంది. బౌలర్లకు పెద్దగా సహకరించని పిచ్‌లపైనా అతడి స్పిన్ ఉపయోగపడేది. అందరూ సిరాజ్ గురించే మాట్లాడుతున్నారు కానీ జడేజాను ఎందుకు పక్కన పెట్టా?ల్సి వచ్చిందో నాకు అర్థం కాలేదు. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో పేసర్ సిరాజ్ కూడా అత్యధిక వికెట్లు తీసిన బౌలరే. అయినప్పటికీ జట్టు ఎంపిక తర్వాత అందరూ టీమ్‌కు మద్దతుగా నిలవాలి. తుది జట్టుపై ఎన్నిసందేహాలు ఉన్నా.. జట్టు ఎంపికయ్యాక అది మన భారత జట్టే. బరిలోకి దిగితే టీమిండియానే విజయం సాధించాలని నేనూ కోరుకుంటున్నా' అని గావస్కర్ వివరించాడు.





రాజకీయాలపై మక్కల్ సెల్వన్ మనసులో మాట!



తనకు ప్రస్తుతం రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని విజయ్ సేతుపతి స్పష్టం చేశారు. పేరు, అధికారం కోసం కాకుండా సమాజానికి సేవ చేయాలనే నిజమైన తపన ఉంటేనే రాజకీయాల్లోకి రావాలని అభిప్రాయపడ్డారు. సినిమాలే తన మొదటి ప్రాధాన్యతని, కొత్త కథలు, పాత్రలతో ప్రేక్షకులను అలరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలోని 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్'తో పాటు పలు చిత్రాల్లో నటిస్తున్నారు.మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కోట్లాది మంది అభిమానులున్న బిగ్ స్టార్. హీరో అయినా? విలన్ అయినా? ఇంకెలాంటి పాత్ర అయినా? అందులో అభినయించాలంటే సేతుపతి ఉండాల్సిందే అంటారు. అతడి ట్యాలెంట్ చూసి వ్యూచర్ సూపర్ స్టార్ రజనీకాంత్ లా ఎదుగుతాడని కెరీర్ ఆరంభంలోనే మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాజకీయాలపై సేతుపతి మనసులో మాటను బయటపెట్టారు. చాలామంది నటులు సినిమాల్లో రాణించిన తర్వాత పాలిటిక్స్ వైపు అడుగులు వేస్తుంటారు. కానీ విజయ్ సేతుపతి ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తనకు ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని సినిమాలే మొదటి ప్రాధాన్యత అని తేల్చి చెప్పారు. ఇతరుల కోసం కాకుండా మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలనే తపన ఉంటేనే రాజకీయాల్లోకి రావాలని అభిప్రాయపడ్డారు. పేరు కోసమో? అధికారం కోసమో? పాలిటిక్స్‌లోకి వెళ్లే మనస్తత్వం తనది కాదని స్పష్టం చేశారు. సమాజంలోని సమస్యలపై స్పందించడం వేరు. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండటం వేరు అని సేతుపతి అన్నారు.సాధారణ పౌరుడిగా తనకు నచ్చిన విషయాలపై మాట్లాడే హక్కు ఎప్పుడూ ఉంటుందన్నారు. సినిమా రంగంలో ఇంకా చేయడానికి చాలా ఉందని కొత్త కథలు, కొత్త పాత్రలతో ప్రేక్షకులను అలరించడమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. తమిళనాడులో సినీ తారల రాజకీయ ఎంట్రీ ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటుంది. ఈ క్రమంలో విజయ్ సేతుపతి కూడా భవిష్యత్తులో పార్టీ పెడతారా లేక ఏదైనా పార్టీకి మద్దతు ఇస్తారా అనే ఊహాగానాలు గతంలో చాలాసార్లు వచ్చాయి. వాటన్నింటికీ సేతుపతి మాటలతో చెక్ పెట్టారు. తాను ఎవరికీ పోటీ కాదని.. తన దారి తనదేనని చెప్పకనే చెప్పారు. ఇక విజయ్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆరేడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో ఒకటి పూరి జగన్నాథ్ దర్శకత్వంలో అతడు హీరోగా నటిస్తోన్న 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' ఒకటి. ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంది. కానీ అనివార్య కారణాలతో రిలీజ్ వాయిదా పడుతోంది. ఇంకా 'బ్రైన్', 'పోకెట్ నవల్', 'ఇంజి వెల్లమ్', 'అర్సన్' చిత్రాల్లో నటిస్తున్నారు.

గ్రీక్ గాడ్ ఆఫ్ బాలీవుడ్ ఇలా అయ్యాడేంటో..!



52 ఏళ్ల హృతిక్ రోషన్ తాజా వీడియోలో కనిపించిన లుక్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. మేకప్, వీడియో ఫిల్టర్లతో వయసు ఛాయలను దాచే ప్రయత్నం చేశారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. సహజమైన లుక్‌లో కనిపించినా తమ అభిమానం తగ్గదని, వయసుతో వచ్చే మార్పులను స్వీకరించాలని సూచిస్తున్నారు. క్రిష్ ఫ్రాంచైజీ కోసం కూడా అభిమానులు ఎదురుచూస్తున్నారు.: బాలీవుడ్ హీరోల్లో అమ్మాయిల ఫాలోయింగ్ ఎక్కువ ఉన్న హీరో ఎవరు అంటే హృతిక్ రోషన్ పేరు వెంటనే వినిపిస్తుంది. దాదాపు పాతిక ఏళ్లుగా హృతిక్ రోషన్ లేడీ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ఈ కారణంగానే హృతిక్ రోషన్‌కి ఏకంగా గ్రీక్ గాడ్ ఆఫ్ బాలీవుడ్ అనే బిరుదు వచ్చింది. గ్రీక్ వీరుడు అని హృతిక్ రోషన్‌ను చూస్తే అనిపిస్తుందని అభిమానులు అంటూ ఉంటారు. ఆయన కండలు తిరిగిన శరీరం, ఆయన ఫిజిక్, ఆయన కళ్లు, ఆయన బాడీ లాంగ్వేజ్ ఇలా ప్రతి దానికి అభిమానులు ఉన్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే హృతిక్ రోషన్ వరుసగా ఫ్లాప్స్ చవిచూసినా, అసలు సినిమాలు చేయకున్నా అభిమానులు మాత్రం తగ్గలేదు. ఆయన్ను ఎప్పటికీ అభిమానిస్తూనే ఉన్నారు. అయితే హృతిక్ రోషన్ తాజాగా కనిపించిన తీరును ఆయన ఫ్యాన్స్ కూడా తప్పుబడుతున్నారు. హృతిక్ రోషన్ లుక్ పై విమర్శలు... ఎంత పెద్ద సెలబ్రిటీ అయినా వయసు మీద పడుతున్న సమయంలో మోహంలో ఉండే ఛార్మింగ్ తగ్గకుండా ఉండదు. దాన్ని సహజంగానే జనాలకు చూపించడం మంచిది. అలా కాదని, ఆ వయసు తాలూకు ముడతలు కనిపించకుండా ప్రయత్నించడం అనేది అవివేకం అవుతుంది. సినిమాల్లో అయితే పర్వాలేదు కానీ నిజ జీవితంలో కూడా ఆ ముడతలు చూపించకుండా ఉండాలి అనుకోవడం ఏమాత్రం కరెక్ట్ కాదు. కానీ హృతిక్ రోషన్ మాత్రం తన వయసు తాలూకు గుర్తులను దాచే ప్రయత్నం చేసి విమర్శలు ఎదుర్కొన్నాడు. అయిదు పదుల వయసు దాటిన కారణంగా ఎవరికి అయినా మొహం పై ముడతలు రావడం సహాయం. వాటిని సహజ సిద్ధంగా చూపిస్తే ఎక్కువ తేడాగా అనిపించదు. కానీ వాటిని కనిపించకుండా చేయాలని చూస్తే మాత్రం మరింత ఎబెట్టు గా మారే ప్రమాదం ఉందని మరోసారి నిరూపితం అయ్యింది. బాలీవుడ్ స్టార్ హీరో వీడియో... తాజాగా హృతిక్ రోషన్ ఒక కార్యక్రమంలో హాజరు కాబోతున్నాను అంటూ వీడియో బైట్ ఇచ్చాడు. ఆ వీడియో బైట్‌లో హృతిక్ రోషన్ లుక్ చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. హృతిక్ వయసు 52 కావడంతో ఆయన మొహం పై సహజ సిద్ధంగా ముడతలు ఏర్పడటం కామన్, కానీ వాటిని ఆయన దాయాల్సిన అవసరం ఏంటో అంటూ ప్రశ్నిస్తున్నారు. మేకప్‌తో పాటు, కాస్త వీడియోను ఫిల్టర్స్ తో విడుదల చేయడం ద్వారా హృతిక్ నేచురల్ లుక్ పోయిందని అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని, ఇలాంటివి హృతిక్ లాంటి పెద్ద స్టార్ చేయడం అనేది కరెక్ట్ కాదని అభిమానులు సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలు షేర్ చేస్తు అంటున్నారు. హృతిక్ ను తాము నేచురల్ లుక్ లో చూడాలి అనుకుంటున్నాం. కాలంతో పాటు వచ్చి మార్పులను స్వీకరించి కూడా హృతిక్ ను అభిమానిస్తామని చాలా మంది కామెంట్ చేస్తున్నారు. ఈ గ్రీక్ వీరుడు బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టి చాలా కాలం అయింది. అయినా కూడా పట్టింపు లేకుండా ఇలా మేకప్ వేసుకుని, ప్రత్యేక కార్యక్రమాలకు హాజరు కావడం, పబ్లిసిటీ కార్యక్రమాలు చేయడం, అవార్డ్ ఫంక్షన్స్ కు హాజరు కావడం ఏంటో అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హృతిక్ గతంతో పోల్చితే సినిమాల విషయంలో సీరియస్‌గా ఉండటం లేదేమో అని కొందరు కామెంట్ చేస్తున్నారు. అందుకు కారణం లేకపోలేదు, ఆయన ఎంపిక చేసుకుంటున్న కథలు, ఆయన దర్శకులు చాలా నిరుత్సాహ పరుస్తున్న విషయం తెల్సిందే. క్రిష్ ఫ్రాంచైజీ మూవీ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నప్పటికీ ఆయన నుంచి రావడం లేదు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మంచి సినిమాలను అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఆ సూపర్ హిట్ సీక్వెల్‌కి రిలీజ్ తిప్పలు తప్పవా?

టాలీవుడ్‌లో ఓ సూపర్ హిట్ మూవీ సీక్వెల్‌పై వివాదం నెలకొంది. మొదటి పార్ట్ నిర్మాత అనుమతి లేకుండా మరో నిర్మాణ సంస్థతో దర్శకుడు సీక్వెల్ ప్లాన్ చేయడంతో లీగల్ ఇష్యూస్ తలెత్తినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే సినిమా పూర్తి చేసిన దర్శకుడు విడుదలకు సిద్ధమవుతుండగా, నిర్మాత లీగల్ నోటీసులు ఇచ్చేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. దీంతో సీక్వెల్ విడుదలపై అనిశ్చితి నెలకొంది.హిట్ సినిమాలకు సీక్వెల్స్ అనేవి కామన్‌గా వస్తూ ఉంటాయి. ఈ మధ్య కాలంలో కూడా ఈ నగరానికి ఏమైంది అనే సినిమాకు సీక్వెల్ వచ్చింది. సీక్వెల్ విషయంలో కొన్ని ఇష్యూస్ రావడంతో మేకర్స్ ఈఎన్ఈ రిపీట్ అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టైటిల్ మార్చడంతో పాటు, మ్యూజిక్ వాడకుండా ఉండటంతో వివాదం ఏమీ లేదని మేకర్స్ చెప్పుకొచ్చారు. సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది, బాక్సాఫీస్ వద్ద తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. మొదటి వారం రోజుల్లో దాదాపు రూ.50 కోట్ల వసూళ్లు రాబట్టింది. హిట్ మూవీ సీక్వెల్ కావడం వల్లే సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ మొదటి వారం రోజుల్లో భారీ వసూళ్లు నమోదు అయ్యాయి అనడంలో సందేహం లేదు. హిట్ సీక్వెల్ అనగానే ప్రేక్షకుల్లో అంచనాలు ఉంటాయి. అందుకే సినిమాకు మంచి ఓపెనింగ్స్ రావడం మనం చూస్తూ ఉంటాం. సీక్వెల్ పై భారీ నమ్మకం... ఆ నమ్మకంతోనే చాలా సినిమాలకు ఇప్పుడు సీక్వెల్స్ రూపొందుతున్నాయి. మొదటి పార్ట్‌కు నిర్మాత ఎవరు అవుతారో వారే సెకండ్ పార్ట్‌కు నిర్మాత కావాల్సి ఉంటుంది. అలా అయితేనే కాపీ రైట్ ఇష్యూ రాకుండా ఉంటుంది. టైటిల్ మొదలుకుని ప్రతీది ఆ మొదటి పార్ట్ నిర్మాత వద్ద హక్కులు ఉంటాయి. అందుకే సీక్వెల్‌ను ఆ నిర్మాత కాదంటే తప్ప మరో నిర్మాత నిర్మించేందుకు వీలు లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఒక సూపర్ హిట్ మూవీ సీక్వెల్ విషయంలో వివాదం నెలకొంది. ఒక చిన్న సినిమాగా వచ్చిన ఆ సినిమాకు బాక్సాఫీస్ వద్ద భారీ విజయం దక్కింది. వందల కోట్ల వసూళ్లు నమోదు కావడంతో ఆ దర్శకుడికి మంచి పేరు వచ్చింది. అంతే కాకుండా ఆ ఫ్రాంచైజీలో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు సీక్వెల్ రాకపోవడంపై ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస సీక్వెల్స్... మొదటి పార్ట్‌ను నిర్మించిన నిర్మాత సీక్వెల్‌ను నిర్మించేందుకు ఒప్పుకున్నప్పటికీ దర్శకుడు ఏవో కారణాల వల్ల మరో నిర్మాణ సంస్థతో కలిసి సీక్వెల్ ను ప్లాన్ చేశాడు. మొదటి పార్ట్ కు సంబంధం లేకుండా సీక్వెల్ చేస్తున్నానంటూ ఆ దర్శకుడు చెబుతున్నప్పటికీ మొదటి పార్ట్ నిర్మాతలు మాత్రం లీగల్ నోటీసులు ఇచ్చేందుకు రెడీ అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవలే మొదటి పార్ట్ ను నిర్మించిన ఆ నిర్మాత సీక్వెల్‌ను వేరే దర్శకుడితో చేస్తాను అంటూ ప్రకటించాడు. దాంతో వివాదం మరింత ముదిరినట్లు అయింది. సీక్వెల్ ను ఇప్పటికే పూర్తి చేసిన దర్శకుడు విడుదల తేదీని ప్రకటించేందుకు రెడీ అవుతున్నాడు. ఇలాంటి సమయంలో మొదటి పార్ట్ నిర్మాత నుంచి తీవ్రమైన ప్రతిఘటన వచ్చే అవకాశాలు ఉన్నాయని, దాంతో విడుదల విషయంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ మూవీ... సీక్వెల్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయాలని ఆశ పడ్డ ఆ దర్శకుడు ఇప్పుడు చిన్నగా అయినా విడుదల చేస్తే చాలు అనుకునే పరిస్థితి నెలకొందని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ దర్శకుడు ఒకవైపు సినిమా మేకింగ్ చూసుకుంటూ, మరో వైపు ఈ లీగల్ ఇష్యూస్ ను దాటే ప్రయత్నాలు చేస్తున్నాడు.



27 దేశాల్లో రికార్డ్..రామాయణం విశ్వవ్యాప్త కలెక్షన్లు!

రామాయణ సినిమా 22 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1,777 కోట్ల వసూళ్లు సాధించింది. ఓవర్సీస్‌లో 64 మిలియన్ డాలర్లకు పైగా రాబట్టి 27 దేశాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. భారత్‌లో రూ.992 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించగా, త్వరలోనే రూ.1,000 కోట్ల మార్కును చేరే అవకాశం ఉంది. : మూడో వారం ముగిసే సమయానికి 'రామాయణ' మొదటి భాగం సినిమా బాక్సాఫీస్ లెక్కలను మరో మలుపు తిప్పింది. ఆరంభంలో అంచనాలకు తగ్గ వేగం చూపించకపోయినా? ఓవర్సీస్ మార్కెట్లో పుంజుకోవడంతో చిత్రం ఇప్పుడు అంతర్జాతీయంగా కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఏకంగా 27 దేశాల్లో ఆల్‌టైమ్ అత్యధిక వసూళు సాధించిన భారతీయ చిత్రంగా నిలవడం విశేషం. విడుదలైన 22వ రోజు గురువారం కూడా విదేశాల్లో రోజుకు 1 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తొలినాళ్లలో వరుసగా ఏడు రోజుల పాటు రోజుకు 100 కోట్ల గ్రాస్ దాటిన వేగం ఇప్పుడు స్వదేశంలో కాస్త నెమ్మదించింది.కలిసి వచ్చింది దేశీయంగా రోజువారీ నెట్ వసూళ్లు 10 కోట్ల లోపు పడిపోయినా? ఇప్పటి వరకు ఇండియాలో 992 కోట్ల నెట్ (1185 కోట్ల గ్రాస్) సాధించింది. శుక్రవారంతో 1000 కోట్ల నెట్ మార్క్‌ను అందుకుని 'ధురంధర్ ద రివెంజ్' తర్వాత ఆ ఘనత సాధించిన రెండో హిందీ సినిమాగా నిలిచే అవకాశం కనిపిస్తోంది. విదేశీ బాక్సాఫీస్ వద్ద 'రామాయణ' సాధించిన పురోగతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా, యూకే, ఇండోనేషియా, థాయ్‌లాండ్‌తో పాటు వియత్నాం, కంబోడియా, నేపాల్ వంటి మార్కెట్లలో సినిమా మంచి ఆదరణ పొందుతోంది. . ఫస్ట్ వీక్‌లోనే రూ.50 కోట్లకు పైగా గ్రాస్! ంటలవతీబితిబవఎవనిబి ముఖ్యంగా రామాయణ కథాంశంతో అనుబంధం ఉన్న కంబోడియా, సింగపూర్ వంటి ఆగ్నేయాసియా దేశాల్లో చిత్రానికి విశేష స్పందన లభిస్తోంది. 22 రోజుల్లో ఓవర్సీస్‌లో 64 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం కలెక్షన్లు 1777 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. సోనీ పిక్చర్స్ ద్వారా విడుదలవడంతో భారతీయ సినిమాలకు కొత్త మార్కెట్లు కూడా తెరుచుకున్నాయి. స్లోవేకియా, ఉక్రెయిన్, లాట్వియా, జార్జియా, అర్మేనియా, కరేబియన్ దీవుల వంటి దేశాల్లోనూ 'రామాయణ' రికార్డు స్థాయి వసూళ్లతో సత్తా చాటింది. 27 దేశాల్లో నంబర్ వన్ భారతీయ చిత్రంగా నిలవడం ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయికి చేరిన తీరును స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఆల్‌టైమ్ అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్న 'రామాయణ' ఇదే జోరు కొనసాగిస్తే వచ్చే వారంలోనే రెండో స్థానానికి చేరుకునే అవకాశాలున్నాయి. 'బాహుబలి 2', 'ధురంధర్ 2' వంటి భారీ చిత్రాలను అధిగమించే దిశగా రామాయణ వసూళ్ల ప్రయాణం సాగుతోంది. నితీష్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా– యశ్ సంయుక్తంగా నిర్మించిన చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా నటించారు. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ద్విభాగ చిత్రంలో రెండో భాగం 2028లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**